www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
06.08.2024
సంపుటి:2 సంచిక:293

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## బంగ్లాదేశ్ లో
# సైనిక పాలన

- దేశం విడిచి వెళ్లిన ప్రధాని షేక్ హసీనా
- ప్రత్యేక విమనంలో భారత్‌కు
- రిజర్వేషన్ల పోరాటంలో తీవ్ర ప్రజావ్యతిరేకత

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
బంగ్లాదేశ్ లో ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఆమె భారత్‌కు చేరుకున్నట్లు తెలిసింది. బంగ్లాదేశ్ కు చెందిన ఓ మిలిటరీ హెలికాప్టర్‌లో త్రిపుర రాజధాని అగర్తలకు షేక్ హసీనా చేరుకున్నట్లుగా జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుపై బంగ్లాదేశ్ మొత్తం అట్టుడుకుతున్న సంగతి తెలిసిందే. దేశమంతా జరుగుతున్న అల్లర్లలో ఇప్పటికే 300 మంది దాకా ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ప్రధాని నివాసానికి భారీగా నిరసన కారులు చేరుకొని షేక్ హసీనా అధికారిక నివాసాన్ని ముట్టడించారు. దీంతో ముందే షేక్ హసీనా అంతకుముందే తన అధికారిక నివాసాన్ని విడిచి వెళ్లారు. బంగ్లాదేశ్‌లో సైనిక పాలన విధిస్తున్నట్లు ఆ దేశ ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జామన్ ప్రకటించారు. తాము శాంతి భద్రతలను అదుపులోకి తెస్తామని చెప్పారు. తాను పూర్తి బాధ్యతలు

..మిగతా 2 లో

## హైదరాబాద్ లో
# కాగ్నిజెంట్ కొత్త సెంటర్

- పది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సెంటర్
- 15 వేల మందికి ఉద్యోగాలు
- సంస్థ సీఈవోతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు సమావేశం
- అనంతరం ప్రభుత్వానికి, కాగ్నిజెంట్ సంస్థ మధ్య ఒప్పందం
- టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్
- ఐటీ రంగానికి సహకరించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది
- ప్రవాస భారతీయులు జన్మభూమి అభివృద్ధికి సహకరించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రపంచంలోనే పేరొందిన ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికతో ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. 20 వేల మంది ఉద్యోగులు పని చేసేందుకు వీలుగా పది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సెంటర్ ఏర్పాటు చేయనున్నది. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు తదితరులు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వానికి, కాగ్నిజెంట్ సంస్థ మధ్య ఒప్పందం జరిగింది.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
గతేడాది సీఎం బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు.
హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని రవి కుమార్ పేర్కొన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది.
ఐటీ రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని సీఎం ఏ రేవంత్ రెడ్డి చెప్పారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్‌ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయన్నారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు.
హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్ 2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్నిస్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.
**తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలు**
ఇదిలా ఉండగా అమెరికాలో స్థిరపడిన ప్రవాస భారతీయులు జన్మభూమి అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమెరికాలో స్థిరపడి ఆ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన వారు, తెలంగాణలో

..మిగతా 2 లో

## షాద్ నగర్ కేసు .. డీఐ, ఐదుగురు
# కానిస్టేబుళ్లు సస్పెండ్

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** షాద్ నగర్ పట్టణంలో దళిత మహిళ పై పోలీసులు విచారణ వేగవంతం చేశారు. షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ (డీఐ) రామిరెడ్డితోపాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఏసీపీ రంగస్వామి తన నివేదికను సీపీకి సమర్పించారు. నివేదిక ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిని సస్పెండ్ చేసినట్లు సీపీ వెల్లడించారు. షాద్‌నగర్ దళితవాడలో నివసించే

..మిగతా 2 లో

# నిండుకుండలా నాగార్జునసాగర్
## 584.40 అడుగులకు చేరిన నీటి మట్టం

- 16 గేట్లు ఎత్తివేత
- 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల
- 22 లక్షల ఆయకట్టు సాగులోకి
- కృష్ణా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- నాగార్జునసాగర్ ఎస్ఈ నాగేశ్వరరావు,



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కరవు పరిస్థితుల నేపథ్యంలో గతేడాది వెలవెలబోయిన నాగార్జునసాగర్, ప్రస్తుతం నిండుకుండలా మారి కలకలలాడుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వరద ప్రవాహం పోటెత్తుతుండటంతో అధికారులు 16గేట్లు ఎత్తారు. తొలుత 6గేట్లను ఎత్తిన అధికారులు క్రమంగా 16గేట్లను తెరిచారు.
ముందుగా నాగార్జునసాగర్ ఎస్ఈ నాగేశ్వరరావు, సీఈ అనిల్ కుమార్ కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి, ఆరు రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అనంతరం మరో పది గేట్లను క్రమక్రమంగా ఎత్తారు. అంతకుముందు దిగువ ప్రాంతాల ప్రజల అప్రమత్తత కోసం మూడుసార్లు సైరన్ను మోగించారు. శ్రీశైలం నుంచి భారీగా వరద నీరు రావడంతో సోమవారం గేట్లు ఓపెన్ చేశామని నాగార్జునసాగర్ ఎస్ఈ నాగేశ్వరరావు పేర్కొన్నారు.
మొత్తం పదహారు క్రస్టు గేట్లు ద్వారా నీటిని దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. సుమారు 2 లక్షలకు పైగా క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వరద నీరు ఫ్లో ఆధారంగా మరిన్ని గేట్లు ఓపెన్ చేస్తామన్నారు. సాగర్ గేట్లు తెరుచుకోవడంతో, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 22 లక్షల ఆయకట్టు సాగులోకి వస్తోంది. సాగర్ సోయగాలు చూసేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో ప్రాజెక్టు వద్ద సందడి నెలకొంది.
ప్రస్తుతం నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్ ఫ్లో 3,23,969 క్యూసెక్కులు ఉండగా, 1,63,691 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590.00 అడుగులు ఉండగా, ప్రస్తుత నీటి మట్టం 584.40 అడుగులకు చేరింది. 312.50 టీఎంసీల పూర్తి నీటి నిల్వ

..మిగతా 2 లో



# కూలింగ్ టవర్స్ కూల్చివేత
## ముగిసిన టవర్ల ప్రస్థానం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
విద్యుత్ కర్మాగారంలో కాలం చెల్లిన కూలింగ్ టవర్స్‌ను అధికారులు కూల్చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్‌లోని ఓఅండ్ఎం కర్మాగారంలో 8 టవర్ల ప్రస్థానం ముగియగా వాటిని అధునాతన టెక్నాలజీ సాయంతో నేలమట్టం చేశారు. ఉమ్మడి ఏపీలో తొలి విద్యుత్ వెలుగులు అందించిన కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లోని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) లో కూలింగ్ టవర్లు ఉన్న ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు భావించారు. కాలం చెల్లడంతో 2020 ఏప్రిల్ 11న ఈ కర్మాగారం మూతపడింది. దీంతో 2023, జనవరి 18 నుంచి కర్మాగారానికి సంబంధించి టవర్ కూల్చివేత పనులు మొదలయ్యాయి.
**దశల్లో ప్రక్రియ**
టవర్ల కూల్చివేత ప్రక్రియకు సంబంధించి, అందులోని మెటీరియల్ తీసుకునే విధంగా హెచ్ఆర్ కమర్షియల్ కాంట్రాక్ట్ కంపెనీ రూ.465 కోట్లకు టెండర్ దక్కించుకుంది. ట్రాన్స్ కో, జిల్లా కలెక్టర్ అనుమతులు పొందిన తర్వాత టవర్లను కూల్చేశారు. దాదాపు 30 మంది సిబ్బంది సుమారు నెల రోజులు ఈ కూల్చివేత సన్నాహాలు చేశారు. 3 దశల్లో ఈ ప్రక్రియ సాగింది. తొలుత 'ఎ' స్టేషన్‌లోని 102 మీటర్ల ఎత్తు కలిగిన 4 కూలింగ్ టవర్లను

..మిగతా 2 లో



# కేసీఆర్‌కు కోర్టు నోటీసులు

- మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారంలో
- మాజీ మంత్రి హరీష్ రావు అధికారులు స్మిత సబర్వాల్, రజత్ కుమార్ కు కూడా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారంలో కేసీఆర్‌కు కోర్టు నోటీసులు ఇచ్చింది. భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు ఈ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ తో పాటు మరో ఎనిమిది మందికి కోర్టు నోటీసులు ఇచ్చింది. కోర్టు నోటీసులు జారీ అయిన వారిలో మాజీ మంత్రి హరీష్ రావు అధికారులు స్మిత సబర్వాల్, రజత్ కుమార్ కూడా ఉన్నారు. సెప్టెంబర్ 5న విచారణకు రావాల్సిందిగా 8 మందికీ

..మిగతా 2 లో



## ప్రభుత్వ స్కూళ్ల పరిశుభ్రతకు గ్రాంట్
- విద్యాశాఖ ఉత్తర్వులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల మెయింటనన్స్, పరిశుభ్రత, మొక్కలకు నీళ్లు పోసేందుకు విద్యాశాఖ గ్రాంట్ ప్రకటించింది. ఈమేరకు విద్యాశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలల పరిశుభ్రత బాధ్యతలను 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'కి అప్పగిస్తున్నట్లు

..మిగతా 2 లో

# మహిళలకు రక్షణ కావాలి



- ప్రజలు భయపడేలా శాంతిభద్రతలు
- ప్రభుత్వ వైఫల్యంగానే వరుస ఘటనలు
- రాష్ట్రంలో నేరాల రేటు పెరిగితే పెట్టుబడులేలా వస్తాయి
- షాద్‌నగర్ ఘటనపై శ్రీనివాస్ గౌడ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
మహిళలకు కేవలం ఉచిత బస్సు ఇచ్చి సంతోషపడమంటే ఎలా అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మహిళలకు రక్షణ, ఆత్మ గౌరవం కావాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు భయపడే పరిస్థితి ఉండేలా శాంతిభద్రతలు ఉన్నాయని, షాద్‌నగర్‌లో మహిళపై దాడి అతి దుర్మార్గమని ఆక్షేపించారు. యథా రాజా తథా ప్రజ అన్నట్లు జరుగుతోందని మండిపడ్డారు. నేరం అంగీకరించాలని ఒక దళిత మహిళను పోలీసులే దారుణంగా హింసిస్తే ఎలా? ఇంకా ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు.
హోంశాఖ బాధ్యతలు కూడా చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏం చేస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. నేరాల రేటు పెరిగితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు వస్తారని, పర్యాటకులు ఎవరు వస్తారని అడిగారు. రాష్ట్రంలో దారుణమైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, చెప్పుకోవడానికి సిగ్గు వేస్తోందని వ్యాఖ్యానించారు. జరుగుతున్న సంఘటనలు ప్రభుత్వ వైఫల్యంగానే చూస్తున్నామన్న ఆయన, ప్రభుత్వ విధానాలతో అందరూ బెదిరింపుల విషయంలో పోటీ పడుతున్నారని ఆరోపించారు.
అభివృద్ధిపై దృష్టి సారించాలి కానీ క్షక సాధింపులు, అనవసర వేధింపులపై కాదని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్ష చేయాలని, తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినకుండా చూడాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## డిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు

- అభ్యర్థుల మరణాలపై కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ
- మృత్యు కుహరాలుగా కోచింగ్ సెంటర్ ప్రాంతాలు
- కోచింగ్ సెంటర్లు యువత జీవితాలతో ఆడుకుంటున్నాయి
- సుప్రీం కోర్టు ఆగ్రహం



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ఢిల్లీ రాజేంద్ర నగర్ యూపీఎస్సీ కోచింగ్ సెంటర్ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ మేరకు సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల మరణాలపై కేంద్ర ప్రభుత్వానికి, ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సివిల్ సర్వీస్ విద్యార్థుల మృతితో కళ్ళు తెరవాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీం పేర్కొంది. కోచింగ్ సెంటర్ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎన్సీఆర్ భద్రత చర్యలపై వివరణ

..మిగతా 2 లో



# హైదరాబాద్ లో కాగ్నిజెంట్ సెంటర్

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు పెట్టాలని కోరారు. న్యూజెర్సీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్, తెలంగాణలో మెట్రో, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు వలయాల ప్రాతిపదికగా అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అందుకు సహకారాన్ని అందించాలని కోరారు.
హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సరసన ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోబోతోందని, ఈ సిటీలో ప్రవాసుల పెట్టుబడుల ఆవశ్యకత ఉందని సీఎం రేవంత్ చెప్పారు. తెలంగాణలో పెట్టే ప్రతి రూపాయికి ఎన్నోరెట్లు ప్రయోజనం చేకూరుతుందన్న సీఎం, ఈ విషయంలో తనదే గ్యారెంటీ అని చెప్పారు. సొంత దేశంలో పెట్టుబడులు పెట్టి తగిన అభివృద్ధి సాధిస్తే, అది ఎంతో తృప్తినిస్తుందనే విషయాన్ని గ్రహించాలని ముఖ్యమంత్రి ప్రవాస భారతీయులకు సూచించారు. తెలంగాణలో సాఫ్ట్‌వేర్, ఫార్మా, హెల్త్ కేర్, ఫ్యూచర్ టెక్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు.

# నిండుకుండలా నాగార్జునసాగర్

మొదటిపేజీ తరువాయి

సామర్థ్యానికి ప్రస్తుత నీటి నిల్వ 294.70 టీఎంసీలు ఉంది. మొత్తం పదహారు గేట్లు ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు.
గత రెండేళ్ల నుంచి సాగర్ జలశయానికి వరద ప్రవాహం లేకపోవడంతో మేజర్ కాల్వలను అధికారులు నిర్లక్ష్యం చేశారు. దీంతో సాగర్ కుడి, ఎడమ కాల్వలు నుంచి మేజర్ కాల్వలకు వెళ్లే ప్రధాన కాల్వలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. కొన్ని చోట్ల కాలువ కట్ట లైనింగ్ సరిగా లేదు. మరికొన్ని చోట్ల కాల్వ లైనింగ్ పనులు జరగకపోవడంతో పగుళ్లు ఏర్పడి రాళ్లు పైకి తేలి నిర్జీవంగా ఉంది. దీంతో పూర్తి సామర్థ్యం మేర నీటిని విడుదల చేయకుండా, కొద్ది కొద్దిగా మేజర్ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.
ఎగువన కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో పెద్దఎత్తున వరద పోటెత్తుతోంది. శ్రీశైలం జలాశయానికి సుంకేశుల, జూరాల నుంచి వరద ప్రవాహం పెరగడంతో, 10 గేట్లను ఎత్తి నీటిని దిగువన ఉన్న నాగర్జునసాగర్కు విడుదల చేస్తున్నారు. కృష్ణా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లవద్దని, పశువులను నదిలోకి తీసుకెళ్లడం లాంటివి చేయవద్దని అధికారులు హెచ్చరించారు. ఇన్‌ఫ్లో ఆధారంగా మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# కూలింగ్ టవర్స్ కూల్చివేత

మొదటిపేజీ తరువాయి

కూల్చివేయగా.. అనంతరం 115 మీటర్ల ఎత్తుగల 4 టవర్లను 2 దశల్లో నేలమట్టం చేశారు. ఇంప్లోషిన్ అనే పేలుడు పదార్థాన్ని కూల్చివేత కోసం వినియోగించారు. టవర్ల ప్రాంతాన్ని శుభ్రం చేసిన అనంతరం కేటీపీఎస్‌కు ఉపయోగపడనుంది. 1965 67 నుంచి 78 వరకూ దశలవారీగా నిర్మించిన ఏ, బీ, సీ పవర్ స్టేషన్లలో 720 మెగావాట్ల విద్యుదుత్పత్తి కోసం ఈ కూలింగ్ టవర్స్ నిర్మించారు. కాగా, టవర్ల కూల్చివేత సమయంలో ప్లాంట్ నుంచి విద్యుత్ సరఫరా చేసే లైన్లలో 2 గంటలపాటు విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపేశారు.

# కేసీఆర్‌కు కోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

నోటీసులను జారీ చేసింది.నాగవెల్లి రాజలింగమూర్తి వేసిన రివిజన్ పిటిషన్ ను భూపాలపల్లి సెషన్స్ కోర్టు స్వీకరించింది. సెప్టెంబర్ 5వ తేదీన ఈ పిటిషన్‌ను కోర్టు విచారించనుంది. గత ఏడాది అక్టోబర్ 25న మేడిగడ్డ కుంగుబాటుపై పీఎస్ లో ఫిర్యాదు నమోదు చేశానని.. తర్వాత జిల్లా ఎస్పీకి, డీజీపీకి కూడా కంప్లైంట్ చేశానని రాజలింగమూర్తి పిటిషన్ లో తెలిపారు. అయినా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా.. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కోర్టుకెక్కినట్లు తెలిపారు.
మొదట ఈ విషయంలో ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ వేయగా.. తన పిటిషన్ ను జడ్జి కొట్టేశారని తెలిపారు. దీంతో తాను హైకోర్టుకు వెళ్లగా.. ఓ రివిజిన్ పిటిషన్‌ను జిల్లా కోర్టులో దాఖలు చేయాల్సిందిగా హైకోర్టు సూచించిందని తెలిపారు. అందుకే తాను రివిజన్ పిటిషన్ వేసినట్లు తెలిపారు.
ఇప్పటికే కాళేశ్వరంపై జ్యుడీషియల్ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా భూపాలపల్లి సెషన్స్ కోర్టు విచారణ చేపడుతుండడంతో మేడిగడ్డ డ్యామేజ్ కేసు ఆసక్తిగా మారింది.

# ప్రభుత్వ స్కూళ్ల పరిశుభ్రతకు గ్రాంట్

మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వుల్లో పేర్కొంది. విద్యార్థుల సంఖ్యను అనుగుణంగా ప్రభుత్వం గ్రాంట్‌ను విడుదల చేసింది. మొత్తంగా పది నెలలకు కలిపి ఒకేసారి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 30 మందిలోపు విద్యార్థులున్న స్కూళ్లకు రూ.3 వేల గ్రాంట్ అందించనున్నట్లు స్పష్టం చేసింది. 31 నుంచి 100 మంది ఉన్న విద్యార్థులున్న బడులకు రూ.6 వేలు, 101 నుంచి 250 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.8 వేలు, 251 నుంచి 500 లోపు విద్యార్థులున్న స్కూళ్లకు రూ.12 వేలు, 750 విద్యార్థులకు పైగా ఉంటే రూ. 20 వేలు చొప్పున ప్రభుత్వం ఇవ్వనుంది.

# డిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు

మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని సుప్రీంకోర్టు కోరింది. జూలై 27న రావుస్ కోచింగ్ సెంటర్ సెల్లార్ లైబ్రరీలో వరద నీరు చేరి ముగ్గురు యూపీఎస్సీ విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే.రావూస్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లో మృతి చెందిన ముగ్గురిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయా యాదవ్ (25), తెలంగాణకు చెందిన తాన్యా సోని (25), కేరళకు చెందిన నెవిన్ డెల్విన్ (24) ఉన్నారు. ముఖ్యంగా కోచింగ్ సెంటర్‌లలో భద్రతా నిబంధనలకు సంబంధించిన సమస్యను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఇటీవలి కాలంలో కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ లలో వివిధ పరీక్షలకు హాజరయ్యే యువత ప్రాణాలను బలిగొన్న సంఘటనలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటి వరకూ నిర్దేశించిన భద్రతా నిబంధనల ఉల్లంఘనలకు కారణాన్ని చూపించాలని కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం, ఎంసీడీని సుప్రీంకోర్టు కోరింది. భద్రతపై జవాబు చెప్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.ఈ మేరకు న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనను తీవ్రంగా ఖండించింది. కోచింగ్ సెంటర్ ప్రాంతాలన్నీ మృత్యు కుహరాలుగా మారాయని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. భద్రతా నిబంధనలతో పాటు గౌరవప్రదమైన జీవితానికి సంబంధించిన ప్రాథమిక నిబంధనలను పూర్తిగా పాటించకపోతే కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ లు ఆన్‌లైన్‌కు మాత్రమే పరిమితమవ్వాల్సి ఉంటుందని హెచ్చరించింది. కోచింగ్ సెంటర్లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యువత జీవితాలతో ఆడుకుంటున్నాయని సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బంగ్లాదేశ్ లో సైనిక పాలన

మొదటిపేజీ తరువాయి



తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. త్వరలోనే బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజలంతా సంయమనం పాటించాలని ఆ దేశ అధికారిక మీడియా ద్వారా వెల్లడించారు.
బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె, దాదాపు 20 ఏళ్లు బంగ్లాదేశ్ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన షేక్ హసీనా అనుహ్య రీతిలో రాజీనామా చేయాల్సి వచ్చింది. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో ఆమె తీవ్ర ప్రజావ్యతిరేకత మూటగట్టుకుని దేశం వీడక తప్పలేదు. 1996లో తొలిసారి బంగ్లాదేశ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆమె దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తీవ్రంగా యత్నించారు. తర్వాత 2009లో తిరిగి బాధ్యతలు చేపట్టిన షేక్ హసీనా సోమవారం పదవికి రాజీనామా చేసే వరకు ఆ దేశ ప్రధానిగా కొనసాగారు. షేక్ హసీనా హయాంలో భారత్‌బంగ్లాదేశ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలపడ్డాయి.1981లో బంగ్లాదేశ్ తిరిగి వచ్చాక రాజకీయాల్లో కీలక నాయకురాలిగా ఎదిగారు. ఈ క్రమంలోనే పలుమార్లు గృహనిర్బంధానికి గురయ్యారు. 1990 డిసెంబర్‌లో ప్రజల ఒత్తిడికి తలొగ్గిన బంగ్లాదేశ్ చివరి సైనిక పాలకుడు లెఫ్టినెంట్ జనరల్ మొహమ్మద్ ఎర్షాద్ రాజీనామా చేశారు. 1991లో జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో షేక్ హసీనా పార్టీ బరిలో నిలిచినప్పటికీ ఆధిక్యం దక్కలేదు. ఆమె ప్రత్యర్థి ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (BNP) గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఖలీదాజియా పార్టీ ఎన్నికల్లో నిజాయితీగా వ్యవహరించలేదనీ హసీనా పార్లమెంటును బహిష్కరించారు. ఆ తర్వాత పలు హింసాత్మక ఘటనలు చెలరేగడం వల్ల చాలా కాలం రాజకీయ గందరగోళం నెలకొంది.
1996 జూన్‌లో జరిగిన ఎన్నికల్లో అవామీ లీగ్ విజయం సాధించగా, హసీనా తొలిసారి బంగ్లాదేశ్ ప్రధాని అయ్యారు. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తీవ్రంగా శ్రమించారు. బంగ్లాదేశ్ ఆర్థికంగా వృద్ధి చెందేందుకు కృషి చేశారు. పేదరికాన్ని తగ్గించేందుకు యత్నించారు. హసీనా మొదటి పదవీ కాలం రాజకీయ గందరగోళం మధ్యే సాగింది. 2001 అక్టోబరులో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఖలీదా జియా నేతృత్వంలోని బీఎన్పీ, మూడు సంకీర్ణ భాగస్వామ్య పక్షాలతో అవామీ లీగ్‌ను ఓడించింది. దీంతో హసీనా పదవిని కోల్పోయారు.
ఈ ఏడాది జనవరిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను ప్రధాన ప్రతిపక్షం బీఎన్పీ సహా దాని మిత్రపక్షాలు బహిష్కరించాయి. దీంతో అధికార అవామీ లీగ్ పార్టీ మూడింట రెండొంతుల స్థానాలను సాధించింది. మొత్తం 300 సీట్లలో 299 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అవామీ లీగ్ 200సీట్లను కైవసం చేసుకొని వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. 2018లో జరిగిన ఎన్నికల్లో 80 శాతం ఓటు హక్కు వినియోగించుకోగా ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో కేవలం 40 శాతం మందే ఓటేశారు. హసీనా ఐదోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టారు. అయితే హసీనా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పలుమార్లు బంగ్లాదేశ్‌లో ఘర్షణలు జరిగాయి. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో గత నెలలో పలు విద్యార్థి సంఘాలు చేపట్టిన ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో హసీనా పదవికి రాజీనామా చేయడం సహా దేశం వీడాల్సిన పరిస్థితి తలెత్తింది. షేక్ హసీనా 2009లో ప్రధానిగా పగ్గాలు చేపట్టిన తరవాత భారత్‌బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాలు ఎంతగానో బలపడ్డాయి

**షేక్ హసీనా ఎక్కువ కాలం బంగ్లాదేశ్ను పాలించిన నేతగా నిలిచారు. ప్రపంచంలో అత్యంత ఎక్కువ కాలం ఓ ప్రభుత్వ అధినేతగా వ్యవహరించిన మహిళగా హసీనా నిలిచారు. బంగ్లాదేశ్‌కు తొలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన ముజిబుర్ రెహ్మాన్ 1975లో హత్యకు గురయ్యారు. ఆయనతో పాటు షేక్ హసీనా తల్లిని, ముగ్గురు సోదరులను కొందరు సైనికాధికారులు హత్య చేశారు. ఈ హత్యలు జరిగినప్పుడు హసీనా బంగ్లాదేశ్‌లో లేరు. ఆ సమయంలో హసీనా ఆరేళ్లు ప్రవాసంలో ఉండి అవామీ లీగ్ పార్టీ నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు.**



# స్వచ్ఛదనం – పచ్చదనంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బతుకమ్మ పార్క్. వద్ద ఏర్పాటుచేసిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై మొక్కలు నాటి, జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా అవి మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణ, అంటువ్యాదులు అరికట్టే చర్యలు, ఇంకుడు గుంతల నిర్వహణ కొత్త ఇంకుడు గుంతల ఏర్పట్ల పై అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఇంకుడు గుంతల అవసరం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆర్.పి లు, సమాఖ్య లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..



**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విదేశీ పెట్టుబడుల ను ఆహ్వానించే సమావేశానికి హాజరు కావడానికి అమెరికాకి వెళుతున్న శుభ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాదారపు అశోక్.**



## వికలాంగునికి బ్యాటరీ వెహికల్ అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి - విశాల భారతి: రాయపర్తి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎండి హుస్సేన్ వికలాంగుడు నిరుపేద కుటుంబానికి చెందినటువంటి వ్యక్తి చాలా ఇబ్బందులు పడుతున్నాడు అని తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి తక్షణమే స్పందించి గత కొన్ని రోజులుగా చాలా ఇబ్బంది పడుతున్న హుస్సేన్ కు దాదాపు 50వేల రూపాయల విలువగల బ్యాటరీ వెహికల్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాదారపు అశోక్ అంజిరెడ్డి ఎన్ఎస్యుఐ పీహెచ్సీ లీడర్ సుధాకర్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.**

## షాద్ నగర్ కేసు .. డీఈ, ఐదుగురు

# కానిస్టేబుళ్లు సస్పెండ్

మొదటిపేజీ తరువాయి



నాగేందర్ తన ఇంట్లో 22.5 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు చోరీ అయ్యాయంటూ జులై 24న పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన ఎదురింట్లో భీమయ్య, సునీత (35) దంపతులు నివసిస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులపై అనుమానంతో డీఐ రామిరెడ్డి 26వ తేదీన పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. తాము చోరీ చేయలేదని వారు చెప్పడంతో ఇంటికి పంపేశారు. 30వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో పోలీసులు మళ్లీ వచ్చి.. ఠాణాకు తీసుకొచ్చి తీవ్రంగా కొట్టారని బాధిత మహిళ సునీత ఆరోపించారు.

# పోటీ పరీక్షలకు ఉచితంగా మెటీరియల్ ఇవ్వండి

- **గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ డిమాండ్**
- **రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు వినతి**

**విశాలభారతి,హైదరాబాద్:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు దినపత్రికలు, పోటీ పరీక్ష పత్రికలకు మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయాలని, అందుకు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సహకరించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్475 నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ కు సోమవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేశ్ వినతి అందజేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ తరఫున ఉచితంగా అందించాలని ఆయన కోరారు. రియాజ్ ఆధ్వర్యంలో గ్రంథాలయాల అభివృద్ధి మరింత జరగాలని వారు కోరారు. విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించిన అంశమని, వీలైనంత త్వరగా మెటీరియల్ అందించాలని వారు పేర్కొన్నారు.

# వైన్స్ టెండర్లలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

- **ఉద్యోగాల్లో, కాంట్రాక్ట్ ఉద్యోగాల్లోనూ..**
- **ఏజెన్సీల్లో వంద శాతం షాపులు వారికే ఇవ్వాలి**
- **బీజేపీ గిరిజన మోర్చా డిమాండ్**

**విశాలభారతి, హైదరాబాద్:**



రాష్ట్రంలో వైన్స్ టెండర్లలో గిరిజనులకు ఐదు శాతం మాత్రమే అమలు చేస్తున్నారని, దాన్ని 10 శాతానికి పెంచి రిజర్వేషన్లు అమలుచేయాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో కమిషనర్‌కు సోమవారం గిరిజన మోర్చా నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కల్యాణ్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన ఉద్యోగులకు ఇచ్చే ప్రమోషన్లకు సైతం 10 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ 10 శాతాన్ని అమలు చేయాలన్నారు. తండాల్లో బెల్టు షాపులను పూర్తిగా అరికట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇస్తామని మోసం చేసిన హామలను అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గిరిజనులపై అక్రమంగా బనాయించిన కేసులను, రూ.లక్ష వరకు విధించిన జరిమానాలను తొలగించాలని వినతిలో పేర్కొన్నారు. గుడుంబా కాస్తున్నారని గిరిజనులపై అక్రమంగా బనాయించిన పీడీ యాక్ట్ కూడా తొలగించాలన్నారు. తండాల్లో ఎక్సైజ్ దాడులను నిలిపివేయాలని, బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలన్నారు. గిరిజనులకు జీవనోపాధిగా వస్తున్న సారాయి మానేసిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల జీవనోపాధి కల్పించాలని కల్యాణ్ నాయక్ డిమాండ్ చేశారు. జీవో నంబర్ 03 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం మద్యం దుకాణాలు గిరిజనులకే కేటాయించాలన్నారు.

# జాతీయ సెమినార్ కు బి.జ్ఞానేశ్వర్



**సికింద్రాబాద్ , విశాలభారతి:** ఈనెల 8 , 9 తేదీల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఎపియస్ విశ్వవిద్యాలయం, రేవా, మధ్య ప్రదేశ్ లో "ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నత విద్యకై ప్రభుత్వ పోషకులు మరియు మన బాధ్యతలు" అనే అంశం పై జాతీయ స్థాయిలో సెమినార్ నిర్వహించనున్నారు. ఈ సెమినార్ కు జాతీయ కార్యవర్గ సభ్యులు సమావేశంలో ,రాష్ట్ర అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ సోమవారం రాత్రి బయలుదేరి వెళ్లారు. అధ్యక్షుడు, యన్.జి.ఓస్. అసోసియేషన్ మరియు టున్నియా, కార్యదర్శి, ఏఐయుఇసి, కి శుభాకాంక్షలు తెలియజేశారు.అయిన అక్కడ సెమినార్ లో ప్రసంగించనున్నారు.పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## అమీన్ పూర్ లో స్వచ్ఛదనంపచ్చదనం ప్రారంభం

- ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి:**పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర కె . నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరు చంద్రకళ గోపాల్, మంజుల ప్రమోద్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






## కస్టమర్లపై రెచ్చిపోయిన రెస్టారెంట్ నిర్వాహకులు

- ఒకరి పరిస్థితి విషమం, ఐదుగురికి తీవ్ర గాయాలు
- భోజనం చల్లగా ఉందని చెప్పడంతో కస్టమర్లపై దాడి
- బాధితులను పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్
- హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

**పటాన్ చెరు,విశాలభారతి:**ఓ రెస్టారెంట్ నిర్వాహకులు కస్టమర్లపై రెచ్చిపోయారు.. భోజనం చల్లారిందని కస్టమర్లు చెప్పడంతో వారిపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడికి దిగారు. కస్టమర్లకు, నిర్వాహకులకు జరిగిన చిన్నపాటి వివాదం హత్యాయత్నం వరకు వెళ్ళింది..ఈ సంఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు...పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ శివారులో ఉన్న పట్నం హైవే రెస్టారెంట్లో భోజనం చేసేందుకు లక్డారం గ్రామానికి చెందిన కొంత మంది వెళ్లారు. హోటల్లో చినిగిపోయిన ఇస్తరాకులు ఇచ్చారని, ఆహారం చల్లారిపోయిందని సర్వర్ తో గొడవపడ్డారు. కుర్చీలు సైతం విరగొట్టారు. దీంతో రుద్రారం గ్రామానికి చెందిన వంశీతో పాటు హోటల్ నిర్వాహకులు దాదాపు 15 మందికిపైగా వచ్చి లక్డారం గ్రామస్తులపై కట్టెలతో, రాడులతో దాడి చేసి హత్యాయత్నానికి దిగారు. ఈ దాడిలో లక్డారం గ్రామానికి చెందిన మాణిక్ రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. అలాగే గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింహ గౌడ్, రాజిరెడ్డిలకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలాన్ని సీఐ ప్రవీణ్ రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**బాధితులను పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్..**

పట్నం హైవే హోటల్ వద్ద గొడవ జరుగుతున్న విషయం తెలిసి అక్కడికి వెళ్లి ఆపడానికి ప్రయత్నించిన మాజీ సర్పంచ్ రాజిరెడ్డిపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడి చేశారు. తీవ్ర గాయాలైన రాజిరెడ్డి, వారి సోదరులను బీరంగూడ వద్ద ఉన్న పానాసియా మెరిడియన్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ విషయంపై పటాన్ చెరు పోలీసు అధికారులతో కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. తక్షణమే రెస్టారెంట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.



## స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రజలు భాగస్వాములవ్వాలి

**తుర్కయంజాల్, విశాలభారతి:**స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. తుర్కయంజాల్ లో చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, కౌన్సిలర్స్, విద్యార్థులతో కలిసి "స్వచ్ఛదనం పచ్చదనం" ర్యాలీలో రాంరెడ్డి పాల్గొన్నారు. తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా నుంచి మాసాబ్ చెరువు వరకు వివిధ పాఠశాలల విద్యార్థులు, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి అట్టహాసంగా ర్యాలీ నిర్వహించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం బుద్ధ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో రాంరెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. అన్ని కాలనీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తుర్కయంజాల్ ను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ కలిసిరావలన్నారు. వచ్చే మూడు నెలల్లో మున్సిపాలిటీ రూపు రేఖలు మారునున్నట్లు తెలిపారు. చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల షెడ్యూల్ లో జరగాల్సిన కార్యక్రమాలు, అన్ని వార్డులలో విజయవంతం చేయాలని కోరారు. వీధి కుక్కల సమస్యకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మాసాబ్ చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెరువు సుందరీకరణ కోసం ప్రత్యేక పద్ధతులను అనుసరిస్తున్నట్లు తెలిపారు. పలు పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులతో చైర్ పర్సన్ పలు అంశాలపై ముచ్చటించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమలలో వైస్ చైర్ పర్సన్ హరితాధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్లు కొశికె ఐలయ్య, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, పుల్లగుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధన్ రాజ్, మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో శ్రీనివాసులు, డీఈ సత్యనారాయణ, ఏఈ భిక్షపతి, శానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్, ఈఈ హరీష్, ఆర్పీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కలు మానవ మనుగడకు జీవనాధారం

- ఇబ్రహీంపట్నం లో "స్వచ్ఛదనం – పచ్చదనం" కార్యక్రమం
- పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కే. శశాంక

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**మొక్కలు మానవ మనుగడకు జీవనాధారం అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కే. శశాంక పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం మండలోని పురపాలక సంఘం ఆవరణలో జిల్లా కలెక్టర్ కె.శశాంక మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేది వరకు జిల్లాలో నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం - పచ్చదనం ద్వారా పారిశుధ్యం, పచ్చదనమును పెంచడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులను, సానిటైజేషన్ సిబ్బందిని, అధికారులను ఉద్దేశించి మాట్లడుతూ మనిషిగా మనం రోజుకు 250 గ్రాముల వరకు చెత్తను ఉత్పత్తి చేస్తున్నాం. ఇదే తరుణంలో చూసుకుంటే సంవత్సరానికి 100 నుండి 200 కెజీల వరకు చెత్తను పోగు చేస్తున్నామని తెలిపారు. అందుకు రెడ్యూస్ , రీయూస్ , రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) విధానంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేస్తూ మనిషి మనుగడకు జీవం పోసే దిశగా పయనించాలన్నారు. మొక్కలు పెంచడంలో ముందుండేలా స్వచ్ఛదనం - పచ్చదనంపై అవగాహన కలిపించే విధంగా ప్రతి ఒక్కరు పయనించాలన్నరు. గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనంకార్యక్రమాన్ని అధికారులు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విజయవంతం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులతో సానిటైజేషన్ సిబ్బందితో, అధికారులతో కలిసి పురపాలక సంఘం కార్యాలయం నుండి స్వచ్ఛదనం - పచ్చదనం పై విద్యార్థుల స్లోగన్లతో ఇబ్రహింపట్నం అంబేడ్కర్ చౌరస్తా వరకు కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీగా వచ్చిన విద్యార్థులతో స్వచ్ఛదనం -పచ్చదనం పై ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రత కోసం నేను వేసిన ముందడుగు తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశాన్ని శుభ్రపరచడంలో సహాయచేస్తానని విద్యార్థులకు, శానిటైజేషన్ సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనంత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి,మున్సిపల్ కమీషనర్ సాగర్, ఎమ్మార్వో సునీత రెడ్డి, శానిటైజేషన్ సిబ్బంది, ప్రభుత్వ కాలేజీ ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఎమ్మెల్యే శ్రీగణేష్

**విశాలభారతి,కంటోన్మెంట్:** మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే కాలుష్య నివారణ,పర్యావరణ పరిరక్షణ సాధ్యమని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్ శ్రీ గణేష్ స్పష్టం చేశారు. స్థానిక నియోజకివర్గం ఏర్పాటు చేసిన పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మోండా డివిజన్లోని టీచర్స్ కాలనీ పార్కులోని మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే ఎన్ శ్రీ గణేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతోపాటు అవి భారీ వృక్షాలుగా ఎదిగే వరకు వాటి కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని గుర్తు చేశారు. పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని సూచించారు.దోమల నివారణకు,చెరువుల సంరక్షణకు,నాళాల క్లీనింగ్, వనమహోత్సవం వంటి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు,రాష్ట్ర ప్రభుత్వం ,ఇటు జిహెచ్ఎంసి తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవలాసని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు మొండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యలు మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సి సంతోష్ యాదవ్, ఆర్ డి నాగేష్ యాదవ్, సి బద్రీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారి ,పంచాయతీ కార్యదర్శికి సన్మానం

- మనఊరు మనబడి స్థాపకులు మహ్మద్ సాబేర్

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**యాచారం మండలంలోని చింతపట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమంలో భాగంగా యాచారం వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి గా బాధ్యత చేపట్టిన రవికుమార్ రెడ్డి ని మనఊరు మనబడి స్థాపకులు మహ్మద్ సాబేర్ , సందీప్ సన్మానించారు. ఈ సందర్భంగా మహమ్మద్ సాబేర్ మాట్లాడుతూ ... 12 సంవత్సరాల నుంచి యాచారం మండలం వ్యవసాయ అధికారిగా విధులు నిర్వర్తిస్తూ , చింతపట్ల గ్రామానికి అనేక సందర్భాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ , కార్యక్రమాలకు పిలిచిన వెంటనే వచ్చే వారిని గుర్తు చేశారు. కొన్నీ వార్డులలో విధి దీపాలు సరిగ్గా పనిచేయక ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ కార్యదర్శి కి వివరించారు. గ్రామస్తులు తాగే మంచినీటి ట్యాంక్ లను కనీసం నెలకు ఒకసారి అయిన శుద్ధి చేయాలనీ,పాఠశాలల్లో కూడ పెరిగిన గడ్డి, పిచ్చి చెట్లను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు.



## గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

- యాచారం మండలంలో జోరుగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం
- ఐదు రోజుల పాటు కార్యక్రమాలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**యాచారం మండలంలో జోరుగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రణాళిక బద్ధంగా ఒక్కో గ్రామానికి అధికారులు, ప్రత్యేక అధికారులు సమక్షంలో మొక్కలు నాటారు. ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. స్వచ్ఛదనం - పచ్చదనం ర్యాలీలో వివిధ పాఠశాల గున్గల్ గ్రామ పంచాయతీలో మండల ప్రత్యేక అధికారి పద్మాజారాణి, ఎంపీడీవో నరేందర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి పద్మాజారాణి మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రతిరోజూ పక్కాగా నిర్వహించి జిల్లాలో యాచారం మండలాన్ని ప్రథమ స్థానంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలన్నారు. ఐదు రోజుల పాటు సాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత , గ్రామ ప్రత్యేక అధికారి అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి శోభారాణి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి మృతి



**మేడిపల్లి,విశాలభారతి:**వరంగల్ హైవే మెయిన్ రోడ్డు మీద వ్యక్తి మృతి చెందాడు. పోలీస్ వారు తెలిపిన ప్రకారం మాలె ఆంజనేయులు తండ్రి కర్రెప్ప వయస్సు 35 సంవత్సరాలు వృత్తి డ్రైవరు. రామాలయం కాలనీ, వెంకటాద్రి టౌన్ షిప్, చౌదరిగూడ కు చెందిన వ్యక్తి ఆదివారం నాడు తన అక్క వున్నటువంటి చిలకనగర్ కు బోనాల పండగ సందర్భంగా వెళ్ళి తిరిగి రాత్రి 22:30 గంటల సమయంలో తనయొక్క బండిపై ఇంటికి వెళుతుండగా మార్గమద్యంలో సి.పి.ఆర్.ఐ రోడ్డు దగ్గర ప్రమాధవ శాత్తు తన బండి స్కిడ్ అయి చెట్టుకు గుద్ధుకొనగా ముక్కుకు పెదవికి గాయాలు అయి అక్కడికక్కడే మరణించాడు. పోలిసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.



## మౌలిక వసతుల కల్పనకు కృషి

**తుర్కయంజాల్, విశాలభారతి:**తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి తెలిపారు. మునగనూరులోని వివిధ కాలనీల్లో స్థానిక కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డితో కలిసి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్లు, డ్రైనేజీ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కాలనీల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రాధాన్య క్రమంలో పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి, డీఈ సత్యనారాయణ, ఏఈ భిక్షపతి, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమానికి సహకరించండి



**విశాలభారతి,చేవెళ్ల:**చేవెళ్ల మండల కేంద్రంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ వచ్చినరు అదే విదంగా మాట్లాడుతూ...ఈ దేశంలో విద్యారంగా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ ని విద్యార్థులు ఆదరించి అభిమానించి విరివిరిగా విద్యార్థి ఉద్యమానికి తమ సహాయ సహకారాలు అందించారు.వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పే విధంగా తమ విధానాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజుల మెంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడాలని అన్నారు.విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయలేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు, చందు, సాయి గణేష్, తేజ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్లు,డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేయాలి

- కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి,విశాలభారతి:** ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రోడ్లు డ్రైనేజీ పనులను మొదలు పెట్టాలని అదేవిధంగా నాలా పనులలో జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలనగర్ డివిజన్లోని దిల్ కుష్ నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వర్షాలు రావడం వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లటం రోడ్లు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా గత కొన్ని నెలలుగా నిర్మాణం చేపడుతున్న నాలా పనులలో జాప్యం జరుగుతుందన్నారు. అధికారులు సత్వరమై పనుల్లో జాప్యం చేయకుండా ప్రజలకు అవసరమైన రోడ్డు డ్రైనేజీ పనులను పూర్తిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**ఆర్మూర్, విశాల భారతి** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నందిపేట్ మండల కేంద్రంలో సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. ఆ వెన్యూ ప్లాంటేషన్ ను సందర్శించి మొక్కలను నాటారు. పలుగుట్ట వద్ద ఉన్న కస్తూర్బా పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయని ఆయా పాఠశాల ప్రిన్సిపాల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నీటి వసతి కోసం తక్షణమే బోరు వేయాలని అధికారులను ఆదేశించారు. నందిపేట్, బజార్ కొత్తూరు, మాయాపూర్ గ్రామాలలో గ్రామ ప్రజలు యువకులతో సమావేశపరిచి ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒకరు పరిశుభ్రత పాటించి గ్రామాన్ని స్వచ్ఛభారత్ గా నిర్మించాలని ప్రతిజ్ఞ చేయించారు. నందిపేట్ మండలంలోని ఐలాపూర్ బాలుర వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ఎంపీ ఓ లక్ష్మీ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ్, కార్యదర్శులు ఇస్సాపల్లి నవీన్ కుమార్, శ్రావణ్ కుమార్, శివకుమార్, మహిళా సంఘాల సభ్యురాలు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం




**వేల్పూర్ విశాల భారతి** వేల్పూరు మండలంలోని అన్ని గ్రామాలలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని అన్ని గ్రామపంచాయతీల లో విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని పర్యటించి స్వచ్ఛతను పాటిస్తూ అందరు కూడా సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్లపై వేయకుండా గ్రామపంచాయతీ ద్వారా తిరుగుతున్న ట్రాక్టర్స్ లో వేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా చేతులు శుభ్రంగా కడుక్కొని మంచినీరును వడపోత చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేసి పచ్చదనంగా చేసినట్లయితే వర్షాలు సమృద్ధిగా కురిచి పంటలు పండే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రతి గ్రామంలోని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పరిశుభ్రత గురించి ప్రతి ఇంటికి వివరించి ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు అధికారులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం

- కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్

**సైదాపూర్ విశాల భారతి** సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కలశాల ఎన్ ఎస్ ఎస్ ఎన్ ఎస్ ఎస్ వళింటర్ల స్వచ్ఛదనం పచ్చదనం.

**కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్.**

సైదాపూర్ విశాల భారతి ఆగస్టు 05: సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కలశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనము కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్ మాట్లాడుతూ కళాశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బాల్యం నుండే సేవా భావాన్ని అలవార్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు.విద్యార్థుల సేవలను కొనియాడారు.జాతీయ సేవా ప్రోగ్రాం అధికారి పి. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శశిధర్ శర్మ,మహేందర్రావు,రాజు,రవి ,రాజశేఖర్ వినయ్,రాజు,సుజాత ఎన్ ఎస్ ఎస్ వాల్ ఇంటర్లు పాల్గొన్నారు.

## నేడు చింతపల్లి మండలంలో చెక్కుల పంపిణీ

- మాజీ ఎంపీపీ కొండూరు భవాని ప్రవీణ్ కుమార్



**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి మండలలో ఇటీవల రోడ్డు ప్రమాదాలకు, అనారోగ్యాలకు గురై సీఎం ఆర్ ఎఫ్ ఆర్థిక సహాయం కోసం అప్లై చేసుకున్న అర్హులైన వారికి నేడు చింతపల్లి మండల కేంద్రంలో చెక్కుల పంపిణీ అందజేస్తున్నట్లు మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరవుతున్నారని వారు అన్నారు. అర్హులైన లబ్ధిదారులు సకాలంలో హాజరై తమ చెక్కులను అందుకోవాలని అన్నారు.



## డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ని అభినందించిన కమీషనర్

- ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్షిప్ ప్రోగ్రాం
- కమీషనర్ సుధీర్ బాబు

**విశాలభారతి, హైదరాబాద్ :** ఏప్రిల్ 29 నుండి మే 17వ తేదీ వరకు అమెరికాలోని యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్షిప్ ప్రోగ్రాంలో పాల్గొన్న రాచకొండ కమిషనరేట్ ఎల్బీ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎర్రోజు సుధాకర్ ను కమీషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో అభినందించారు. ప్రపంచాన్ని మరింత సురక్షితమైన ప్రదేశంగా మార్చడంతో పాటు ఇండో పసిఫిక్, దక్షిణ మధ్య ఆసియా ప్రాంతాల్లో దేశాంతర నేరాల నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యల గురించి ఈ కార్యక్రమంలో శిక్షణ అందించారని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న నూతన అంశాలను రాచకొండ పరిధిలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కూడా ఉపయోగించాలని కమిషనర్ సూచించారు.





# మా ప్లాట్లపై కబ్జాదారుల కన్ను పడింది

- తప్పుడు పత్రాలతో కాజేయాలని చూస్తున్నారు
- పొజిషన్లో మేమే ఉన్నాం.. న్యాయం చేయండి
- కొల్లూర్ లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్
- రామచంద్రాపురం తహసీల్దార్కు వినతి పత్రం

**పటాన్ చెరు (రామచంద్రాపురం),విశాలభారతి:** తమ ప్లాట్లను కాజేయాలని చూస్తున్న వారి నుండి కాపాడాలని కొల్లూర్ లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

సోమవారం రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయానికి వందలాది మంది ప్లాట్ ఓనర్లు చేరుకుని, తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పైసా పైసా కూడబెట్టి కొనుక్కున్న తమ ప్లాట్లను కొంతమంది తప్పుడు పత్రాలను సృష్టించి వాటిని కాజేయాలని చూస్తున్నారని లక్ష్మీపురం కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు పత్రాలతో పేదల స్థలాలను ధరణిలో ఎక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సత్తయ్య, మల్లేష్, నర్సింహా మూర్తి తదితరులు మాట్లాడారు. కొల్లూర్లోని సర్వే నంబర్లు 174, 175, 177, 180 నుండి 183, 186 నుండి 190 వరకు గల లక్ష్మీపురం కాలనీ లేఅవుట్లో దాదాపు 1500 మంది పేదలు ప్లాట్లు కొనుగోలు చేశారని అన్నారు. 1984 నుండి తామే పొజిషన్లో ఉన్నామని కానీ ఇటీవల కొంతమంది తప్పుడు పత్రాలను సృష్టించి తమ ప్లాట్లను ఆక్రమించాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ప్లాట్ ఓనర్లకు అనుకూలంగా రెవెన్యూ అధికారులు లోకాయుక్తాకు నివేదిక ఇచ్చారని, దానికి అనుగుణంగా తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి న్యాయం చేయాలని కోరనున్నట్లు వారు పేర్కొన్నారు. తమ ప్లాట్ల స్థలాలను ధరణి పోర్టల్లో చేర్చుకోవడానికి దరఖాస్తులు చేసుకున్నారని, అక్రమ పద్ధతితో ప్లాట్లను ఆక్రమించుకోవాలనుకునే వారికి అధికారులు సహకరించవద్దని తహసీల్దార్కు వారు విజ్ఞప్తి చేశారు.



## పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి,విశాలభారతి:** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రతి ఒక్కరు తమ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్. తెలంగాణ ప్రభుత్వం పిలుపుమేరకు సోమవారం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద ఉన్న వార్డు కార్యాలయంలో స్వచ్ఛత పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మొక్కలను పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కనైనా నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను తగిన రక్షణ చర్యలు తీసుకోవలసిన బాధ్యత మొక్క నాటిన వారిదేనన్నారు. ప్రభుత్వ హరిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు , ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి బచ్చుమల్లి, శివ చౌదరి, ఫణి కుమార్, అప్పారావు, ప్రకాష్ , రజిత తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అధికారులకు సూచించారు. ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ లో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 180 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్బంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- నల్లవెల్లి, మొండిగౌరెల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురి
- తెలంగాణ భూముల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 127, నల్లవెల్లి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 567,531 హద్దులు నిర్మించి అక్రమంగా రిజిస్ట్రేషన్ లు చేసుకొని డాక్యుమెంట్లు సృష్టించిన భూ కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్ సమక్షంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మొండిగౌరెల్లి రెవిన్యూ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 127 లో కొంతమంది అక్రమంగా భూమిని కబ్జా చేసి దానిలో గెస్ట్ హౌస్ లు నిర్మించుకున్నారని తెలిపారు. గతంలో యాచారం తహసీల్దార్ వాటిని తొలగించారని గుర్తు చేశారు . రెవిన్యూ అధికారుల , ప్రజాప్రతినిధుల అండదండలతో మళ్ళీ గెస్ట్ హౌస్ లు నిర్మించుకున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వ భూమి పిఓటి 1977 చట్టానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఈ స్థలం లో ప్రభుత్వ సంస్థలకు ఉపయోగించుకోవాలని , గ్రామంలో ఉన్న ఇంటిస్థలం లేని పేదలకు ఒక్కొక్కరికి 120 గజాల స్థలం ఇవ్వాలని కోరారు. నల్లవెల్లి రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ల లో సర్వే నెంబర్లు వేయకుండా ప్రభుత్వ భూములలో అక్రమంగా డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో యాచారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో భూముల పరిరక్షణ సమితి కమిటీ కోశాధికారి మంద లింగం, కమిటీ సభ్యులు దూసరి లక్ష్మన్, డబ్బికర్ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయం ప్రారంభోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

- ఈనెల 10 , 11 న ఊర పోచమ్మ దేవాలయ ఉత్సవాలు

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఊరపోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం గోడపత్రికను ఆలయ ధర్మకర్త వెదిరె పాండు రంగారెడ్డి , కొల్లోజు పెంటాచారి మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సుంకరి పాండు, ఆనం గళ్ల యాదయ్య తో పాటుగా గ్రామస్థులు సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 10 , 11 న రెండు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ట , బోనాలు , పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పచ్ పాండాల జంగయ్య గౌడ్ , మాజీ ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్ , చీరాల రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## పచ్చదనం పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం పచ్చదనం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:** పచ్చదనం పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమం ప్రారంభించిందని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ, డివిజన్లో పరిధిలో కార్యక్రమం దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

- యాచారం మండలంలో జోరుగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం
- ఐదు రోజుల పాటు కార్యక్రమాలు



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** యాచారం మండలంలో జోరుగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రణాళిక బద్ధంగా ఒక్కో గ్రామానికి అధికారులు, ప్రత్యేక అధికారులు సమక్షంలో మొక్కలు నాటారు. ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. స్వచ్ఛదనం – పచ్చదనం ర్యాలీలో వివిధ పాఠశాల గున్గల్ గ్రామ పంచాయతీలో మండల ప్రత్యేక అధికారి పద్మాజారాణి, ఎంపీడీవో నరేందర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి పద్మాజారాణి మాట్లాడుతూ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను ప్రతిరోజూ పక్కాగా నిర్వహించి జిల్లాలో యాచారం మండలాన్ని ప్రథమ స్థానంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలన్నారు. ఐదు రోజుల పాటు సాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత , గ్రామ ప్రత్యేక అధికారి అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి శోభారాణి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పాలకీడులో పచ్చదనం స్వచ్ఛధనం కార్యక్రమం

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం స్వచ్ఛధనం కార్యక్రమం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పాలకీడులో ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాలకీడు ఎంపీడీఓ జీ లక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ భాద్యతగా మొక్కలు పెంచాలి. అట్టి మొక్కలు పెంచడం వల్ల వాటి ఉపయోగాలు గురించి అందరు తెలుసుకొవాలి అన్నారు.పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా చేయాలన్నారు. ప్రభు త్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వైద్యశాలల ఆవరణలో విధిగా నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. మండలంలో లోని అన్ని గ్రామాలలో, వార్డులలో చెత్త చేదారం, పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో పాలకీడు ఎంపీడీఓ జీ లక్ష్మి, జడ్పీహెచ్ స్ స్కూల్ ప్రిన్సిపల్ కాటయ్య, పాలకీడు పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, మరియు ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, విబికే గ్రామ అధికారులు, స్కూల్ పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి



**వనపర్తి, విశాల భారతి::** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు ఆటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఆగష్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. 33 శాతంగా ఉండాల్సిన అటవీ చెట్లు కొట్టేయడం వల్ల గణనీయంగా పడిపోయింది అన్నారు. తద్వారా వన్పర్తి జిల్లాలో సరైన వర్షాలు పడటం లేదని చెప్పారు. పశ్చిమ కనుమల్లో అటవీ శాతం ఎక్కువగా ఉండటం వల్ల మహారాష్ట్ర, కర్నాటకలో కురుస్తున్న వర్షాలకు కృష్ణ నది ప్రవాహం వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారీగా రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టీ 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మొక్కలు నాటి శ్రమదానం చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లపై సీఎం వ్యాఖ్యలు బాధాకరం

**తొర్రూరు, విశాలభారతి:** ప్రైవేటు టీచర్లను కించపరిచేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని తొర్రూరు ప్రాంతానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అభిప్రాయపడ్డారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో తాజాగా జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేటు ఉపాధ్యాయులను కించపరిచే విధంగా మాట్లాడిన తీరు ప్రైవేటు ఉపాధ్యాయులను గాయపరిచిందన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులను అవమానిస్తే, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను కూడా అవమానించినట్టేనని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారమే ప్రైవేటు పాఠశాలలు నడుస్తున్నాయని, విద్యా హక్కు చట్టం ప్రకారం తగిన బోధనార్హతలు కలిగిన ఉపాధ్యాయులను నియమించుకొని విద్యాసేవ చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను కూడా రేవంత్ రెడ్డి అవమానకరంగా మాట్లాడడం ఆయన స్థాయికి తగదన్నారు.



## చిల్డ్రన్ హోమ్స్ ని తనిఖీ చేసిన జిల్లా కమిటీ

**మహబూబాబాద్, విశాల భారతి:** జిల్లాలో బాల బాలికల రక్షణ, సంరక్షణ కోసం ఉన్న చిల్డ్రన్ హోమ్స్ ని జిల్లా తనిఖీ కమిటీ వారు తనిఖీ చేశారు. జె జె యాక్ట్ 2022 క్రింద జిల్లాలో నడుస్తున్న బంజారా సేవా సమితి, ఆశా భవన్ మరియు బాలసదనం (బాలికల) హోమ్స్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, జిల్లా సంక్షేమ సమితి చైర్ పర్సన్ నాగవాణి , బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ లక్ష్మి, ఇంచార్జ్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం వీరన్న తనిఖీ చేసి బాలబాలికలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.ఇట్టి తనిఖీలో చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్స్ ఉన్నారు.




## యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

- యువత సరైన మార్గం ఎంచుకోవాలి
- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలు & డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు ప్రసాద్ మాట్లాడుతూ.. యువతను పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం కానుంది తెలిపారు. చదువుని కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేరపూరిత వ్యక్తులతో సన్నిహితంగా ఉండొద్దని. విద్యార్థి దశ చాలా కీలకమని సన్మార్గంలో పయనిస్తే విజయం సాధిస్తారని విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించి గొప్ప వారు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని సైదాపూర్, వేన్నేపల్లి, సోమరం గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి సచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంత సుధాకర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుండి 9వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో స్థానిక నేతలు మహిళాసంఘం నాయకులు, యువజన సంఘాల నాయకులు,సభ్యులతో ర్యాలీలు సమావేశాలు నిర్వహించి పారిశుద్ధ్యం మొక్కల పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. త్రాగునీరు వర్షపు నీటి సంరక్షణ మురుగు గుంతల పూడ్చివేత క్లోరినేషన్ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య,రాఘవులు, విద్యాన్ రెడ్డి,బొమ్మగాని రాజు, ఆంజనేయులు, దాసరి సందీప్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**శాలిగౌరారం ,విశాలభారతి:** జాలోని గూడెంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం పేరుతో మన ప్రభుత్వం ఈ కార్యక్రమన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం ఉంచాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని, సోమవారం నుండి 05 రోజుల వరకు ఈ కార్యక్రమం చేప్పటడం జరుగుతుందన్నారు. ఇంట్లో నీడను , పండ్లను ఇచ్చే చెట్లను పెంచాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, ఇంచార్జి మండల రెవిన్యూ అధికారి సత్తార్ , ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి, ఆర్ ఐ అజారుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అన్నెబొయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి బాధ్యత కార్యదర్శులు లదే

**మరిపెడ, విశాల భారతి:** డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండల ఎలమంచి తండా గ్రామపంచాయతీలో స్వచ్ఛధనం, పచ్చదనం అనే కార్యక్రమంలో భాగంగా ఎలమంచి తండా అంగన్వాడి కేంద్రాన్ని మరిపెడ మండల స్పెషల్ ఆఫీసర్ తనిఖీ చేయడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్ ముందు అక్కడ ఉన్న కలుపు మొక్కలు, మరియు గుంతలు అపరిశుభ్రంగా ఉండడాన్ని చూస్తూ, నీరు వృధా పోయి రోడ్డుపై ప్రవహిస్తుంటే పాకురు పట్టడాన్ని గమనించి, కార్యదర్శి మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం చేస్తున్నారు మీరు? గ్రామాల బాధ్యత మీదే కదా ఇలా ఉంటే దోమలు రాకుండా ఏం వస్తాయి అని కార్యదర్శి మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన ప్రజాప్రతినిధులు

**డోర్నకల్, విశాలభారతి:** నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రేడ్య నాయక్ ను మరిపెడ మండలం ఎంపీపీ ,జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల ఎంపీపీ అధ్యక్షులు, జడ్పిటిసిల అధ్యక్షులు, అందరూ కలిసి ఈరోజు ఉగ్గంపల్లి తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యేను సత్కరించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ,మీరందరూ గడిచిన ఐదు సంవత్సరాలు నాకు చేదోడు వాదోడుగా నిలబడినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపు తున్నాను. మన ప్రభుత్వం లేకపోయినా మనమందరము ఇకముందు ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల పక్షాన పోరాటం చేస్తూ, ఆ హామీలన్నిటిని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చే విధంగా మన గొంతుకను వినిపించాలనీ, మీరందరూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల తరపున పోరాడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల ఎంపీపీ అరుణ రాంబాబు, మరిపెడ మండల వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, రఘు మరిపెడ మండలం ఎంపీటీసీలు భారీ సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు.



## బస్టాండ్ లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన అనిల్ కుమార్

**ఇందల్వాయి విశాల భారతి** ఇందల్వాయి బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి సీసీ కెమెరాల దాత అనిల్ కుమార్ గౌడ్ సుమారు 20 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. సిసి కెమెరాల ప్రారంభోత్సవానికి సోమవారం నిజామాబాద్ ఆర్టీసీ డిపో డిఎం. సచ్చిదానంద్, సిఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎంతో అత్యంత కీలకంగా పాత్ర పోషించే సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన అనిల్ కుమార్ గౌడ్ ను అభినందించారు. నేరాలను నియంత్రించాలంటే ఒక్కో సీసీ కెమెరా 100 మందితో సమానం అని వారు కొనియాడారు. ఇలాగే కొందరు ముందుకు వచ్చి ఇందల్వాయి బస్టాండ్ లో ఉన్న సమస్యల పట్ల అందరూ సహకరిస్తారని ఆశిస్తున్నామని వారు కోరారు. ఎవరైనా హనుమాన్స్పదంగా కనిపించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కంట్రోలర్ దేవిదాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

- తల్లి తర్వాత తల్లి లాంటి దేవాలయం అంగన్వాడి కేంద్రం
- మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీలో అంగన్వాడీ టు సెంటర్ నందు మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ , ప్రత్యేక అతిథిగా పాల్గొని సున్నా నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసము కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎల్లమ్మ చిన్నపిల్లల తల్లులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగపరచుకోవాలని ప్రతిరోజు పిల్లలకు గుడ్లు, పాలు ,అంగన్వాడి సెంటర్ నుంచి వచ్చే ప్రతి పథకాన్ని సద్వినియోగ పరుచుకుంటూ. తల్లి తర్వాత పిల్లల సంరక్షణకై పాటుపడే తల్లి లాంటి హృదయం కల అంగన్వాడి సెంటర్ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లావణ్య,అంగన్వాడీ టీచర్ పట్ల రాధ,ఉమ,సుశీల,విజయ,ఆశావర్కర్లు,వినోద, జ్యోతి, మహిళలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



## దేవస్థానం చైర్మన్ గా ఎటుకూరి రమేష్ ఎన్నిక

**అనంతగిరి, విశాలభారతి:** గొండ్రియల గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేవాలయ డివిజన ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ గా ఏటుకూరి రమేష్, ఆరుగురు ధర్మకర్తలు మాగి కనకయ్య,శనగపాటి నాగమణి, బండ్ల నాగమణి,చెన్నుపాటి పుల్లయ్య,నెల్లూరు వెంకటేశ్వర్లు (అమ్మయ్యగారు),వెలిశాల హనుమాచారిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షుడు రమేష్‌ను,ధర్మకర్తలను ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అనంతగిరి మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని అనంతగిరి మండలాన్ని ఒక ఉన్నతమైన స్థానానికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,నాయకులు బుర్రా పుల్లారెడ్డి,బుర్రా ప్రమోద్ రెడ్డి,బాబు నాయక్,బుర్రా నరసింహారెడ్డి ,నాగుల్ మీరా, గోండ్రియల గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టెముక్కుల బాబు, నెల్లూరు వెంకటప్పయ్య, నెల్లూరి వినయ్,ఎటుకూరి సురేష్ ,గంగూరి శ్రీను,ముత్యాల రావు,వెంకటరమణ,వెంకటప్పయ్య,శేషయ్య,ఎమ్. వెంకటేశ్వరరావు,వై.నరసింహారావు ఎన్ నరసింహారావు,రవి,నాగేంద్రబాబు వేణు, ఎండోమెంట్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

- ఎస్సై రాజేందర్

**కరకగూడెం,విశాలభారతి:** మండల పరిధిలో కొంతమంది వ్యక్తులు గంజాయి, అంబర్, కైనిలను విచ్చలవిడిగా సేవిస్తున్నారు. ఇ నేపథ్యంలో సోమవారం నాడు ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణాచేసిన, సేవించిన చట్టపరమైన చర్యలు తప్పవని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు. కరకగూడెం లో ప్రధాన సెంటర్‌లో మాదకద్రవ్యాలపై వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.

## మానవత్వం చాటుకున్న పోలీసులు

**చిన్నగూడూరు,విశాలభారతి:** మండలంలో నివాసం ఉంటున్న కామరాపు దానమ్మ,వయసు 103 అయినవారు పట్టించుకోకుండా వదిలేయడంతో చాలా దీననీయ పరిస్థితులో ఉన్నందున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ నేతృత్వంలో చిన్నగూడూరు ఎస్.ఐ ఝాన్సీ, మరిపెడ సీఐ హతీరం సహృదయంతో ఒక నెలకు సరిపోయేల కిరాణం సామాను, బియ్యం బస్తా, మరియు చీర అందించి బాసటగా నిలిచారు.





## కొత్త ఆవిష్కరణలతో సమస్యలు పరిష్కారం

**వనపర్తి, విశాల భారతి::** ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో నూతన ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడు గ్రౌండ్ లో ఎంపిక అయిన ఆవిష్కరణకు ఒక ప్రత్యేక స్టాల్ కేటాయించి అందులో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులకు సూచిస్తూ మనం చేసే రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఏదైనా సమస్యను తక్కువ ఖర్చుతో కానీ కొత్త విధానంతో కానీ ఒక పరికరంతో లేదా ఒక ఆలోచనతో సులువుగా పరిష్కరించడాన్నె ఆవిషకరణ అంటారని తెలిపారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలను గుర్తించి ఆవిష్కర్తలకు ప్రభుత్వం ద్వారా మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి వారికి ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు ఇంటింటా ఎన్నోవేటర్ అనే కార్యక్రమం ద్వారా నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ రంగంలో లేదా మరే ఇతర రంగంలో అయిన సమస్యను సులువుగా పరిష్కరించేందుకు విద్యార్థులు, యువకులు కొత్త విధానాలను అవలంభిస్తుంటారు అలాంటి వారిని గుర్తించి ఇంటింటా ఇన్నోవేటర్ వాట్సాప్ ద్వారా నమోదు చేయించాలని సూచించారు. నమోదు చేయడానికి వాట్సాప్ నెంబర్ 9100678543 లో ఆవిష్కర్త పేరు, చిరునామా, ఫోన్ నెంబర్, ఆవిష్కరించిన అంశము క్లుప్తంగా రాసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోడానికి ఆగష్టు 10 చివరి తెదిగా పేర్కొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలి

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లిమండల కేంద్రంలోని డిండి ఎత్తిపోతల పథకం డి పి ఆర్ వెంటనే అమలు చేయాలని ఈనెల 9న నల్లగొండలో జరుగు జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరించి ప్రచార జీపీ యాత్ర ప్రారంభించి ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ.. 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం



నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 9న నల్లగొండలో ప్రాజెక్టుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సులో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు
ఈ సమావేశంలో సిపిఎం చింతపల్లి మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు, పీఏ పల్లి మండల కార్యదర్శ పెరిక విజయ్ కుమార్, యాదయ్య, ఎండి సర్దార్, ఏర్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి

- **మంత్రి దనసరి అనసూయ సీతక్క**
- **ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి**

**వాజేడు, విశాలభారతి:** ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి తో ఐదు మారుమూల గ్రామాల కోసం జిల్లా లో రెండవ కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఎడ్జర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , గ్రామీణ నీటి సరఫర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏ ఎస్పి శివం ఉపాద్యాయ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏజన్సీ ప్రాంతంలో ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవతో జిల్లాలో రెండవ కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి సారి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అదే విధంగా ఎడ్జర్లపల్లిలో ఏర్పాటు చేశామని తెలిపారు .ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు ఏర్పాటు చేశామని ప్రతి రోజు ఒక ఏఎన్ఎం ఒక ఆశా వర్కర్ విధులు నిర్వర్తిస్తారని, వారానికి రెండు రోజులు డాక్టర్ అందుబాటులో అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెట్పిటీసీ పాయం రమణ, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, మండల ప్రత్యేక అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, తహశీల్దారు, ఎంపి డి ఓ, ప్రాజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగస్వామ్యులు కావాలి

- **భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్**

**బాల్కొండ, విశాల భారతి** స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్ అన్నారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం భీమ్‌గల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను శుభ్రం చేశారు.అలాగే మంచినీటి ట్యాంకులను క్లీనింగ్ చేసి, కార్మికులచే పరిసరాల పరిశుభ్రత, పిచ్చి మొక్కల తొలగించి,తడి,పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామకృష్ణ, కౌన్సిలర్ సిహెచ్ గంగాధర్,సతీష్ గౌడ్, లింగయ్య,బోదిరె నర్సయ్య, నాయకులు మల్లెల ప్రసాద్,మూత లింబాద్రి,నల్లూరి శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ నరేందర్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను విధుల నుండి తొలగించాలి

- **తడకమళ్ల రవికుమార్**

**తుంగతుర్తి, విశాలభారతి:** సైబరాబాద్ పరిధి లోని షాద్ నగర్ పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత, భీమయ్య వారి కొడుకు జగదీష్ ను దొంగతనం ఆరోపణ కేసులో పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి తన కొడుకు ముందే బాధితురాలు అయిన మహిళ బట్టలు విప్పి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ల రవికుమార్ అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొంగతనం ఆరోపణలపై ఇటువంటి దర్యాప్తు చేయకుండానే దళిత మహిళలపై థర్డ్ డిగ్రీ ఘటనకు పాల్పడిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి పోలీస్ సిబ్బంది రఫీ, మోహన్ లాల్, కరుణాకర్, అఖిల వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధ్యులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బొంగురు మల్లేష్, బొజ్జ సాయి కిరణ్, బొంగురు మధు, తడకమళ్ల మల్లికార్జున్, తడకమళ్ల మధు, గడ్డం నితిన్, కొండా మధు, బొంకూరి ప్రసాద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- **తహసీల్దార్ సూర్యనారాయణ**

**పినపాక, విశాల భారతి :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత పచ్చదనాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఈ నెల ఐదు నుంచి తొమ్మిదొవ తారీఖు వరకు నిర్వహించనున్నది. దీనిలో భాగంగా సోమవారంనాడు పినపాక మండలం జానంపేట ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సూర్యనారాయణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని , నాటిన వాటిని సంరక్షించాలని అన్నారు. మొక్కలు నాటి పర్యవేక్షించినప్పుడే వాతావరణం ఆహ్లాదకరంగా మారి సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సమృద్ధిగా జీవనం సాగిస్తారని చెప్పారు. మొక్కలు నాటడం మానవ కర్తవ్యం కాబట్టి ప్రతి వ్యక్తి తమ కర్తవ్యాన్ని తప్పకుండా నెరవేర్చాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం , వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందిన విద్యార్థులు సమీరా ,మహేశ్వరి మరియు అభినయ్ లకు తహసీల్దార్ సూర్యనారాయణ బహుమతులు అందజేశారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పినపాక మండలాధ్యక్షులు దూళిపూడి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రహీమ్, పాఠశాల ఉపాధ్యాయులు , పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

**తొర్రూరు, విశాల భారతి:** చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని తహశీల్దార్ కు వినతిపత్రాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తొర్రూరు లో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ప్రకారం అధిక నిధులు కేటాయించాలని, ఎస్సీ ఉప కులాలైన మాల, మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి 750కోట్లు కేటాయించాలని , అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతీ కుటుంబానికి 12లక్షల ఆర్థిక సహాయం అందించాలని,ప్రతీ ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇళ్లు నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం అందించాలని, ఎస్సీ యువతకు స్వయం ఉపాధి కై సబ్సిడీ రుణాలకు సం"నికి 1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది అని, సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, నిరుద్యోగ,రైతు , మహిళా డిక్లరేషన్లు ప్రకటించి తీరా గద్దెనెక్కి డిక్లరేషన్లను డైవర్ట్ చేస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నారు అని తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కారు కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, కిన్నెర యాదగిరి,మూల శేఖర్,గట్టు రాంబాబు,గంధం రాజు, గట్ల భరత్,రాయపురం రాజకుమార్, ఛలపతీ రాజ్, నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, నూకల నవీన్,తాటి జగదీష్,కుమ్మరికుంట్ల శివ, భూక్యా నాగేష్,కె.రాంమ్మూర్తి, బబ్లూ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.




## దళారుల చేతిలో దంతాలపల్లి ఏపీజీవీబీ బ్యాంకు

**నర్సింహులపేట, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గ దంతాలపల్లి మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకులో నరసింహుల పేట మండల పరిసర ప్రాంతంలోని రైతులు, ఇతర ఎకౌంట్లో చాలా ఉన్నాయి. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ విషయాన్ని, ఆసరాగా తీసుకొని ఏపీజీవీ బ్యాంక్ అధికారులు మధ్యవర్తుల తో బ్యాంకు సిబ్బంది ముడుపులు దండుకుంటున్నారు. ఒక ఫైల్ కు ఒక రేటు మాట్లాడుకుని. సుమారు 500 నుంచి 3000 రూపాయలను తీసుకొని. రైతులను మభ్యపెట్టి దోచుకుంటున్నారు. ఈ విషయం తెలిసి కూడా బ్యాంకు పై అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్టుగా, వ్యవహరిస్తున్నారని రైతులు చర్చించుకుంటున్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన

**తుంగతుర్తి, విశాలాభారతి:** మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న మాట్లతు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని, వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా సంభవించే అష్కరం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే.సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, యాదగిరి,చారి, ఏఎన్ఎం లు భారతి, శైలజ , ఉపాధ్యాయులు,ఆశ కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



## బడికి తాళం వేసిన విద్యార్థులు

**అశ్వాపురం, విశాలభారతి:** విద్యాబోధన పక్కన పెడితే అసలు ఉపాధ్యాయులు లేనప్పుడు బడి ఎందుకని ఆ పాఠశాల విద్యార్థులు బడికి తాళం వేశారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుర్నవల్లి కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కుర్నపల్లి కొత్తూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉన్న ఆయన కూడా సరిగా బడికి రావడం లేదు అని వాపోయారు. ఐదో తరగతి చదువుతున్న 48 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడే ఉన్నారని చెప్పారు, మిగతా విద్యార్థులకు ఉపాధ్యాయులు లేరని తెలిపారు. ఉపాధ్యాయులు లేనప్పుడు బడి ఎందుకని తాళం వేశామన్నారు. మా పాఠశాలకు వెంటనే ఉపాధ్యాయులని కేటాయించాలని విద్యార్థులు బడి ముందు ధర్నా చేపట్టారు. విద్యార్థిని విద్యార్థులు ఇప్పటికే చదువుకు దూరంగా ఉన్నటువంటి పరిస్థితి ఉందని, ఇప్పుడిప్పుడే విద్యార్థులు చదువుకు దగ్గరవుతున్న తరుణంలో పాఠశాలకు సరిపడే ఉపాధ్యాయులు లేకపోవడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులు డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో వెంటాడుతుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా అధికారులు ప్రజా ప్రతినిధులు మా పాఠశాలకు దృష్టి పెట్టి వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థులు కోరారు.

## ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడుగా లాబిశెట్టి భానుచందర్

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండల ఆర్యవైశ్య అధ్యక్షుడిగా పడిగల గ్రామానికి చెందిన లాబీశెట్టి భానుచందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా చిటిమల రాజకుమార్ కోశాధికారిగా ఉత్తూరు గంగాధర్ ను నియమించారు.ఇందులో భాగంగా రాష్ట్ర ఈసీ మెంబర్ పోల సుధాకర్ వీరికి నియామక పత్రాన్ని అందజేశారు. వేల్పూర్ మండల ఆర్యవైశ్యుల ఉన్నతికి పాటుపడతానని ఈ సందర్భంగా భానుచందర్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా ఎన్నిక చేసినటువంటి ఆర్యవైశ్య మండల నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడగల గంగాధర్ నోముల అనిల్



నోముల శ్రీనివాస్. నోముల సతీష్. ఆర్యవైశ్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్

**బాల్కొండ,విశాలభారత** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని భీమ్‌గల్ మండలం స్పెషల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి బడా భీంగల్,చేంగల్ గ్రామాలలో ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో మొక్కలు నాటి,గ్రామస్థాయి అధికారులతో,పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహించి ,మహిళా సంఘాలకు,గ్రామ ప్రజలకు స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన కల్పించారు.కార్మికులచే పరిసరాల పరిశుభ్రత,పిచ్చి మొక్కల తొలగించి ,మండలంలోని అన్ని గ్రామాలలో రోడ్ల వెంబడి మొక్కలు పాటించాలని అధికారులకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, ఉపాధి హామీ ఎపిఓ నర్సయ్య, పంచాయతీరాజ్ ఏఈ విక్రమ్,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# చికెన్ వ్యర్థాల టెండర్ చాలా కాస్ట్

- గత ఏడాది మున్సిపాలిటీ ఆదాయానికి భారీ గండి
- 8 నెలల గడువులో 29 లక్షలకు పైచిలుకు టెండర్ పలికింది

**వనపర్తి, విశాల భారతి::** గత ఏడాదిలో చికెన్ వ్యర్థాల వనపర్తి మున్సిపాలిటీకి ఆశించినంతగా ఆదాయం సభకుర్చలేదు. చికెన్ వ్యర్థాల డిమాండ్ రోజురోజు పెరగడంతో ఆశావాహులు మొగ్గు చూపారు. గత ఏడాదిలాగే ఓ సామాజిక వర్గానికి చెందిన సభ్యులకు ఇవ్వాలని కొన్ని నెలలుగా సాగుతున్న విషయంలో మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గ సభ్యులు అనుకున్నట్లే ఓపెన్ టెండర్ నిర్వహించి మున్సిపాలిటీకి రావలసిన ఆదాయంపై దృష్టి సారించారు. సోమవారం నిర్వహించిన చికెన్ వ్యర్థాల టెండర్లులో 11 మంది పాల్గొన్నారు. గత ఏడాది మూడు లక్షల పైచిలుకు టెండర్ దక్కించుకున్న వ్యక్తి ఏడాది కూడా ఆ టెండర్ దారుడే 29 లక్షల 30 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. టెండర్ నడుస్తున్న సమయంలో వాదపవాదములు జరిగినప్పటికీ మున్సిపాలిటీ రావలసిన ఆదాయం కోసం అధికారులు, పాలకవర్గ సభ్యులు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. నిబంధనల ప్రకారం టెండర్ దక్కించుకున్న టెండర్ దారుడు ఆర్డర్ ఇచ్చే సమయానికి 50 శాతం ఇవ్వాలని అధికారులు ఆదేశించారు.

**చికెన్ వ్యర్థాలకు గతంలో ఏమైంది:**

చికెన్ వ్యర్థాలకు భారీగా డిమాండ్ ఉన్న నేపథ్యంలో గత ఏడాది వనపర్తి మున్సిపాలిటీకి ఎవరి శాపం వల్ల ఆశించినంతగా ఆదాయం రాకపోవడానికి కారకులు ఎవరో...?? చిత్తశుద్ధి లేని మున్సిపల్ అధికారులు, గత పాలకవర్గ సభ్యుల అంతర్గత మంతనాల వల్లే మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడిందని చెప్పాలి. మున్సిపాలిటీ అధికారులు రాజకీయ వత్తిళ్ల కు లోబడకుండా మున్సిపాలిటీకి రావలసిన ఆదాయ వనరులను సమకూర్చడంలో అధికారులు చిత్తశుద్ధి ప్రదర్శించాలని పుర ప్రజలు కోరుతున్నారు. చికెన్ వ్యర్థాలకు ఇంతగా డిమాండ్ ఉందని పుర ప్రజలు అవాక్కవుతున్నారు. ఇప్పటికే వనపర్తి మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులు జీరోతో కొట్టుమిట్టాలాడుతున్న పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీకి రావలసిన ఆదాయంపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు అధికారులను రివ్యూ మీటింగ్ పెట్టి ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్, నాల్ల బిల్లులు, ఫ్లెక్సీల పై రావలసిన ఆదాయం, ఇతర పన్నులపై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలని కోరుతున్నారు.



# ఏవోని కలిసిన సిఆర్పి ఉపాధ్యాయులు

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లాకు నూతనంగా విచ్చేసిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మాలోత్ సైదా నాయక్ సార్ కి మరియు ఏవో కి ఈరోజు మహబూబాబాద్ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు ధారావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాదావత్ శ్రీను, పిడుగు రవీందర్, తేజావత్ హుస్సేన్, భరత్, రాజన్న, హనుమంతు, రవి, భీముడు తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పూర్తి చేయాలి

- జిల్లా ఉద్యాన అధికారి టి నాగయ్య

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందించే పథకముల లక్ష్యంను పూర్తి చేసేందుకు, అధికారులు, ఆయిల్ పామ్, డ్రిప్ కంపెనీ సిబ్బంది కృషి చేయాలనీ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో ఉద్యాన అధికారులు, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ, డ్రిప్ కంపెనీ, సిబ్బంది తో ఆయిల్ ఫామ్ సాగు పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతు లు అధిక ఆదాయం పొందే అవకాశం ఉన్నందున, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. 202425 ఆర్థిక సంవత్సరం లో సూర్యాపేట జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన సాగు లక్ష్యం 2500 ఎకరాలు ఉందని తెలిపారు. ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను సమానవ్యం చేసుకొని ఈ సంవత్సరం జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం సాధించాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అందించే రాయితిలను రైతులకు వివరించి నీటి వసతి ఉన్న రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారులు, మహేష్, కట్ట స్వాతి, ప్రదీప్తి, ప్రమిత , సూపరిండెంట్ నరహరి, ఎం ఐ ఇంజనీర్ నరేష్,ఆయిల్ ఫామ్ మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ లు, క్షేత్ర సహాయకులు, వివిధ డ్రిఫ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏకలవ్య గురుకుల సమస్యలను పరిష్కరించాలి

**బయ్యారం, విశాలభారతి:** నామాలపాడు గ్రామంలో ఉన్న ఏకలవ్య గురుకులంలో సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో ఏకలవ్య గురుకులంను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని అనంతరం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ గణేష్‌లు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఉడికి ఉడకనటువంటి భోజనం పెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడోద్దని అన్నారు. సమస్యలు ఎక్కువ అవుతున్న కనీసం స్పందించని కలెక్టర్. అంతేకాకుండా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కలెక్టర్ తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసును ఎమ్మెల్యే ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సిద్దు, ప్రకాష్, రాఘవేంద్రరావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లు, గ్రామం స్వచ్ఛంగా పచ్చగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ముస్తాబాద్, విశాల భారతి:** ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని కేకే మహేందర్ రెడ్డి తో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా.. పచ్చగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం..స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ముస్తాబాద్ లో కార్యక్రమాన్ని చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. అనంతరం ముస్తాబాద్ కొత్త బస్టాండ్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం దాకా చేపట్టిన ర్యాలీ లో కలెక్టర్, డీపీఓ వీర బుచ్చయ్య, మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొని, నినాదాలు చేశారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం క్రింద ఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య వివరించారు. పలువురు రైతులకు సేంద్రియ ఎరువుల పంపిణీ చేశారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ పచ్చదనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వారంలో రెండు రోజులు డ్రై డే గా పాటించాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి నియంత్రణలో జిల్లా పనితీరు మెరుగ్గా ఉందని, భవిష్యత్తు లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ముస్తాబాద్ తహసిల్దార్ కార్యాలయ తరలింపు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన భూమి గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, చిన్నతనం నుంచే పారిశుధ్య నిర్వహణ పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కే కే మహేందర్ రెడ్డి మాట్లాడారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం, చెట్లు లేకపోవడం వల్ల గ్రామంలో కోతుల సమస్యలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ ముస్తాబాద్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతులు కొనసాగుతుండగా పరిశీలించారు. అక్కడి నుంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించగా, స్కూల్ ఆవరణలో నీరు నిలువకుండా కచ్చా కలువ నిర్మించాలని, ఆవరణ శుభ్రం చేసి మొక్కలు నాటించాలని డీఆర్డీఓ శేషాద్రిని కలెక్టర్ ఆదేశించారు. తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి, మండల ప్రత్యేక అధికారి లత, సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి, తహసిల్దార్ సురేష్, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

**సూర్యాపేట, విశాలభారతి** ఏబిసిడి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చు అని ఈనెల ఒకటో తారీకు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ద్వారా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ లో వర్గీకరణ అమలు పరుస్తూ తీసుకున్న నిర్ణయానికి మాదిగ జాతి అంతా సుప్రీంకోర్టుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాదిగ జాతి ముద్దుబిడ్డ మహాజననేత మందకృష్ణ మాదిగకు సూర్యాపేట మాదిగ జర్నలిస్టులు పాల్వాయి జానయ్య,కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మిర్చి యార్డులో ఏర్పాటు చేసిన మాదిగ జర్నలిస్టుల సమావేశంలో వారు మాట్లాడారు. అణిచివేత నుండి అణగారిన స్థాయిలో నుండి నిసహాయత స్థితిలో నుండి నిమ్న జాతీయులు దళిత జాతీయులు శాసించే స్థాయికి పరిపాలించే స్థాయికి ఎదగాలని కోరుకున్న భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలను ఆదర్శంగా తీసుకొని తమ జాతి వర్గీయులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సంకల్పించి ఎస్సీలలో ఒక వర్గం మాత్రమే అభివృద్ధి చెందుతూ మిగిలిన వర్గాలకు అన్యాయం జరుగుతున్న పరిస్థితిని గమనించి 1994 లో ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని చేపట్టిన మహా జననేత మాన్య మందకృష్ణ మాదిగకు అదే విధంగా వర్గీకరణ చేపట్టాలని కోరుతూ పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రతి ఇంట్లో పెట్టుకున్నట్లుగానే మందకృష్ణ మాదిగ చిత్రపటాన్ని ప్రతి మాదిగ ఇంట్లో ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రూథర్ బిక్షం, కందుల నాగరాజు, మామిడి శంకర్, నందిపాటి సైదులు, గుడి ప్రభాకర్, ఏర్పుల ప్రవీణ్, సూరారపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ బస్టాండ్ లో గుంతలు

- వారం రోజుల్లో గుంతపొడుస్తామన్న ఆర్టీసీ డిఎం

**ఇందల్ వాయి విశాల భారతి:** ఇందల్ వాయి మండల కేంద్రంలో బస్టాండ్ పరిధిలో గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్టీసీ పెద్ద గుంతగా ఏర్పడింది. గుంతలో ఆర్టీసీ బస్సులు ఎన్నో ప్రమాదాలకు గురి అయ్యి ప్రమాదాలు జరిగాయి. బస్టాండుకు వచ్చిన ప్రతి బస్సు ఈ గుంత దాటవలసిందే, గుంత ద్వారా ఎన్నో ద్విచక్ర వాహనాలు ఎన్నో ప్రమాదాలకు గురి అయిన సందర్భాలు ఉన్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తక్షణమే స్పందించి ఆర్టిసి డీఎం. ఆనంద్ తో మాట్లాడి తక్షణమే ఈ గుంత మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరడంతో తక్షణమే డిఎం ఆనంద్ స్పందించి వారం రోజుల్లో గుంత నిర్మాణ పనులు పూర్తి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జితేందర్ దృష్టికి రావడంతో తక్షణమే అధికారులతో మాట్లాడి పలు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.



# మత్తు పదార్థాలు, నిషేధిత వస్తువులు అమ్మితే చర్యలు తప్పవు

**బెల్లంపల్లి, విశాల భారతి** మత్తు పదార్థాలు, గంజాయి, పొగాకు ఉత్పత్తులు అంబార్ గుట్కా వంటి నిషేధిత వస్తువులు విద్యార్థులు చదువుకునే పాఠశాలకు వంద మీటర్ల సమీపంలో దుకాణం యజమానులు ఎవరైనా అమ్మితే చర్యలు తప్పవు. సోమవారం బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు దుకాణాలను ఇన్స్పెక్టర్, సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ, పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో దుకాణం యజమానులు ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్థాలు, గంజాయి, నిషేధిత వస్తువులు పొగాకు గుట్కా వంటి వాటిని అమ్మ రాదని సూచించారు. అలా ఎక్కడైనా అమ్ముతున్నట్టు తెలిస్తే 100 డయల్ కు లేదా పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని వెంటనే తమ సిబ్బంది వచ్చి అట్టి దుకాణం యజమాని పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ దేవయ్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ ఉప వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పునివ్వడం హర్షణీయం

- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**సూర్యాపేట, విశాలభారతి** ఎస్సీ ఉప వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జీవో తీసుకువచ్చారని అన్నారు. ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిందన్నారు. ఎస్సీ,ఎస్టీ కేటగిరిలో మరింత వెనుకబడిన కులాలకు విడివిడిగా కోటాలు ఇచ్చుకోవడానికి అనుమతించడం సానుకూలమైన అంశమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రిజర్వేషన్ల ఫలితాలు అన్ని వర్గాలకు దక్కాలంటే బీసీలలో వర్గీకరణ చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీచేయడం పట్లస్వాగతిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు ఆధారంగా రుణమాఫీ అమలు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. అన్ని బ్యాంకులలో రైతులు తీసుకున్న అన్ని రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నప్పటికీ కొన్ని హామీలు మాత్రమే అమలు చేసిందని మిగతా హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి

**వనపర్తి, విశాల భారతి::** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నాణ్యత పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూచిస్తూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఒక నమ్మకంతో ప్రజావాణి కి ఫిర్యాదులు తీసుకొని వస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అవసరం అయితే క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టవద్దని పరిష్కరించలేనివి ఉంటే అట్టి విషయాన్ని సదరు ఫిర్యాదుదారుకు లేఖ ద్వారా తెలియజేయాలని సూచించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జడ్పి సి. ఈ ఓ యాదయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# పి ఆర్ టి యు మండల అధ్యక్షుడిగా దేవానందం

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండలం టీచర్స్ యూనియన్ పిఆర్టియు సంఘ అధ్యక్షుడిగా బోద దేవానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పిఆర్టియు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో భాగంగా మండల అధ్యక్షునిగా బోడ దేవానందం, ప్రధాన కార్యదర్శిగా సివి నరసింహారావు, అసోసియేట్ అధ్యక్షులుగా రాజేంద్ర గౌడ్, శైలజ, కార్యదర్శిగా రాకేష్, మహిళా కార్యదర్శిగా అంజలని ఏకగ్రీవంగా ఎన్నుకొని వీరికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ రెడ్డి వెంకటేశ్వర గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. ఎలక్షన్ పరిశీలకులుగా కృష్ణారెడ్డి గంటా అశోక్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వనజ, వేల్పూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెంట జలంధర్, జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఇస్మార్ట్ తో థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకునే కమర్షియల్ సినిమా



## : ఉస్తాద్ రామ్ పోతినేని

ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్ లో అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ అవ్వడంతో మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్ థ్రిల్లింగ్ డోస్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్ లో చాలా గ్రాండ్ గా జరిగింది. ట్రైలర్ డబుల్ ఇస్మార్ట్ స్టోరీ లైన్ లోని ఒక గ్రిప్పింగ్ గ్లింప్స్ ని అందిస్తుంది. ఎక్సయిటింగ్, హై స్టేక్స్ తో కూడిన ప్లాట్‌ను రివిల్ చేస్తుంది. బిగ్ బుల్ సంజయ్ దత్ అమరత్వం కోసం ఓ సెన్సేషనల్ ఎక్స్పరిమెంట్ చేస్తాడు. డబుల్ ఇస్మార్ట్ బాడీలోకి తన బ్రెయిన్ ని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం అతని ప్లాన్. ఇది రెండు బిగ్ డైనమోల మధ్య ఇంటెన్స్ వార్ కి స్టేజ్ ని సెట్ చేస్తోంది ట్రైలర్ అన్ని కమర్షియల్ హంగులతో ఆదరగొట్టింది. లవ్ ట్రాక్ యూత్‌ఫుల్ అయితే, మదర్ సెంటిమెంట్ మరో కీ ఎలిమెంట్. అలాగే మూవీలో పూరి ట్రేడ్‌మార్క్ మాస్, యాక్షన్ అంశాలు ఉన్నాయి. వన్‌లైనర్లు బుల్లెట్ లా పేలాయి. పూరి టేకింగ్ చాలా స్టైలిష్‌గా వుంది. సినిమా విజువల్‌గా అద్భుతంగా వుంది. శివలింగం వద్ద క్లైమాక్స్ ఎపిసోడ్ మైండ్ బ్లోయింగ్ గా వుంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ పాత్రలో అద్భుతంగా కనిపించారు. తన పవర్‌ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్‌తో డబుల్ ఎనర్జీని తెచ్చారు. సంజయ్ దత్ బిగ్ బుల్‌గా టెర్రిఫిక్ గా వున్నారు. కావ్య థాపర్ సూపర్‌హాట్‌గా కనిపించింది. రామ్‌తో అద్భుతమైన కెమిస్ట్రీని పంచుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఉస్తాద్ రామ్ పోతినేని మాట్లాడుతూ.. హాయ్ విశాఖపట్నం. 2018లో పూరి గారిని గోవాలో కలిశాను. ఎలాంటి సినిమా చేద్దామని అనుకున్నప్పుడు పదేళ్ళ తర్వాత గుర్తుండిపోయే క్యారెక్టర్ చేద్దామని అన్నాను. అప్పుడు ఆయన ఇస్మార్ట్ శంకర్ రాశారు. ఇస్మార్ట్ శంకర్ క్యారెక్టర్ గురించి చెప్పాలంటే మెంటల్ మాస్ మ్యాడ్ నెస్ వాడు. యాక్ట్ చేస్తున్నపుడు నాకు వచ్చిన కిక్ వేరు. అలాంటి మెంటల్ మాస్ మ్యాడ్ నెస్ క్యారెక్టర్ తో ఒక కికియాస్ స్క్రిప్ట్ వుంటే ఎలా ఉంటుందని అనుకున్నాం. అప్పుడు ఈ డబుల్ ఇస్మార్ట్ స్క్రిప్ట్ రాశారు. ఇప్పటివరకూ ఆయన చేసిన సినిమాల్లో అన్నిటికంటే ఎక్కువ టైం తీసుకొని చేశారు. చాలా కష్టపడ్డారు. ఆయనతో పని చేసినప్పుడు ఎంత కిక్ వుంటుందో స్క్రిప్ట్ విన్నప్పుడు కూడా అంతే కిక్ వుంటుంది. కమర్షియల్ సినిమా అంటే గుర్తుకువచ్చేది పూరి గారే. కమర్షియల్ సినిమా అంటే అంత ఈజీ కాదు. కానీ ఒక్కసారి కమర్షియల్ సినిమా హిట్ అయితే దాంట్లో వచ్చే కిక్ ఇంక దేంట్లో రాదు. కమర్షియల్ సినిమాలో థియేటర్స్ లో చేసుకునేది ఒక సెలబ్రేషన్. అది ఇస్మార్ట్ శంకర్ అప్పుడు చూశాను. మళ్ళీ డబుల్ ఇస్మార్ట్ కి ఆ కిక్ వుంటుందని ఆశిస్తున్నాను. అందరం చాలా ఇష్టపడి చేశాం. అలీ గారు ట్రాక్ చాలా ఎంజాయ్ చేస్తారు. కావ్య స్వీట్ హార్ట్. చాలా మంచి అమ్మాయి. టెంపర్ వంశీ క్యారెక్టర్ కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. విష్ చాలా హార్డ్ వర్క్ చేశారు. తను ఛార్మి గారికి రైట్ హ్యాండ్ లాంటి వాడు. చాలా కష్టపడ్డారు. థాంక్ యూ ఛార్మి గారు. ఫ్యాన్స్ నుంచే ఎనర్జీ వస్తుంది. వైజాగ్ వచ్చిన ప్రతిసారి ఆ ఎనర్జీ తీసుకెళ్తా. ఆగస్ట్ 15న కలుద్దాం. మార్ ముంతా చోడ్ చింతా. థాంక్ యూ అల్' అన్నారు.




## పతాక సన్నివేశాల చిత్రీకరణలో

# పుష్ప2 ది రూల్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు పెంచేస్తున్నాయి. టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. దేవిశ్రీప్రసాద్ అత్యద్భుతమైన సంగీతానికి, చంద్రబోస్ సాహిత్యానికి.. ఆ పాటల్లో హీరో స్టెప్స్‌కి అందరూ ఫిదా అవుతున్నారు. రోజురోజు కు అంచనాలు పెంచుకుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ ఆర్‌ఎఫ్‌సీలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుంది. ప్రస్తుతం పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో వున్నారు. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటున్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ఎంతో హైలైట్‌గా వుండబోతున్నాయని అంటున్నారు.

# నిండైన చీరలో ఎంత గ్లామరో..

సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ ను అందుకుంటోంది. తెలుగులో ఆమెకు "భీమ్లా నాయక్" సినిమా ద్వారా పెద్ద బ్రేక్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా విజయంతో, సంయుక్తకు టాలీవుడ్‌లో వరుసగా మంచి అవకాశాలు లభించాయి. "భీమ్లా నాయక్" తర్వాత సంయుక్త "బింబిసార", "సార్", "విరూపాక్ష" వంటి చిత్రాలలో నటించి బ్లాక్ బస్టర్ హిట్లు అందుకుంది. ఈ విజయాలతో సంయుక్త టాలీవుడ్‌లో ఒక గోల్డెన్ బ్యూటీగా మారిపోయింది. చాలా తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరైంది. ప్రస్తుతం నిఖిల్ సరసన "స్వయంభూ" చిత్రంలో నటిస్తూ, మరోసారి తన ప్రతిభను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉంది. సంయుక్త టాలీవుడ్‌లో మాత్రమే కాకుండా మాలీవుడ్‌లో కూడా తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంది. ఈ బ్యూటీ ఇటీవలే బాలీవుడ్‌లో కూడా అడుగు పెట్టింది. చరణ్ తేజ్ ఉప్పాలపాటి దర్శకత్వంలో రూపొందుతున్న "మహారాగ్ని" సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్‌లో ఆమె కారు రేసింగ్ సీక్వెన్స్‌లో, గ్లామరస్ లుక్‌లో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సంయుక్త సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్‌తో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటుంది. తన ఫోటోషూట్స్ ద్వారా ఆమె గ్లామర్ షో చేస్తూ అభిమానులను అలరిస్తుంది. ఏ దుస్తులలోనైనా, అది చీరల్లోనైనా, మోడ్రన్ డ్రెస్సుల్లోనైనా, ఆమె తన అందం, క్యూట్ నెస్‌ను ఏ మాత్రం తగ్గకుండా చూపిస్తుంది. ఈ మధ్య కాలంలో ఆమె షేర్ చేసిన గ్రీన్ కలర్ కలర్ ప్లెయిన్ శారీలో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోల్లో ఆమె స్లీవ్ లెస్ బ్లౌజ్‌తో, క్రేజీ నెక్ సెట్ ధరించి స్టన్నింగ్ లుక్‌లో కనిపిస్తోంది. శారీ పైటను కాస్త పక్కకు వేసుకుని, ఎద అందాలను హైలైట్ చేస్తూ క్లాసీగా కనిపిస్తూ, మరింత గ్లామర్‌ను చూపిస్తోంది. అందం విషయంలో సంయుక్త తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను సొంతం చేసుకుంది. సినిమాలతో మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో కూడా తన అభిమానులను పెంచుకుంటూ, ప్రతి రోజూ కొత్త కొత్త ఫాలోవర్స్‌ను పొందుతోంది. మరి ఆమె కెరీర్ కు ఈ క్రేజ్ ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి.





# "తంగలాన్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఎస్ కేఎన్ మాట్లాడుతూ విక్రమ్ గారి సూపర్ హిట్ సినిమా అపరిచితుడు, కానీ ఆయన మనందరికీ సుపరిచితుడే. జ్ఞానవేల్ రాజా గారు కొద్ది రోజుల క్రితం తంగలాన్ 15 నిమిషాల ఫుటేజ్ చూపించారు. అది చూశాక ఈ సినిమా వేరే లెవల్ అనిపించింది. ప్రేక్షకుల్ని ఒక కొత్త అనుభూతికి లోనుచేస్తుంది. విక్రమ్ గారిని రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు అభిమానిస్తారు. పా.రంజిత్ గారికి తెలుగులో అభిమానులు ఉన్నారు. వాళ్లంతా ఉదయం ఆటనే చూసేందుకు థియేటర్స్ కు వస్తారు. ఆయన మార్క్ తంగలాన్ లో మరోసారి కనిపిస్తోంది. జ్ఞానవేల్ రాజా గారు తన సినిమాలను సగర్వంగా సమర్పిస్తారు. ఆయన మరెన్నో తెలుగు మూవీస్ చేయాలని కోరుకుంటున్నా. రాజా సాబ్ హీరోయిన్ మాళవిక ఈ సినిమా కోసం ఎంత కష్టపడిందో నాకు తెలుసు. తంగలాన్ సినిమా ఈ టీమ్ అందరికీ బ్లాక్ బస్టర్ ఇవ్వాలి. అన్నారు. డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ ఆట పాటలతో కూడిన సినిమాలు చూస్తుంటాం కానీ మన చరిత్రను చూపిస్తూ, మన గుర్తులకు తెరరూపమిచ్చే సినిమాలు రూపొందిస్తుంటారు దర్శకుడు పా రంజిత్ గారు. ఆయన సినిమాలను బాగా అభిమానిస్తాను. విక్రమ్ గారు గ్రేట్ యాక్టర్. తంగలాన్ లో విక్రమ్ గారి పర్ ఫార్మెన్స్ అద్భుతం. తంగలాన్ సినిమా ఆస్కార్ కు వెళ్లాలి. ఆ ప్రయత్నం ప్రొడ్యూసర్ జ్ఞానవేల్ గారు చేయాలని కోరుకుంటున్నా. ఈ నెల 15న థియేటర్స్ లో తంగలాన్ మూవీ ప్రతి ఒక్కరూ చూడాలని కోరుకుంటున్నా. అన్నారు.




# మెకానిక్ రాకీ ఫస్ట్ సింగిల్ గుల్లెడు గుల్లెడు

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించబోతున్నారు. డెబ్యుటెంట్ రవితేజ ముళ్లపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని SRT ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. రీసెంట్ గా రిలీజైన గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. మెకానిక్ రాకీ ఫస్ట్ సింగిల్ గుల్లెడు గుల్లెడు ఆగస్ట్ 7న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. సాంగ్ అనౌన్స్ మేని పోస్టర్ లో విశ్వక్, మీనాక్షి చౌదరి బ్యూటీఫుల్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ చార్ట్ బస్టర్ ఆల్బం అందించారు. సాంగ్స్ అన్నీ వైరల్ హిట్ కాబోతున్నాయి. ట్రై యాంగిల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. హైబడ్జెట్ తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. మనోజ్ కటసాని డీవోపీ, అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్.



# షూటింగ్ పూర్తి చేసుకున్న "ఓం శివం"

దీపా మూవీస్ బ్యానర్ పై భార్గవ కృష్ణ హీరో గా పరిచయం అవుతున్న చిత్రం "ఓం శివం".కె. ఎన్. కృష్ణ . కనకపుర నిర్మాత. తెలుగు, తమిళ్, కన్నడ భాషలలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి ఆల్విన్ దర్శకుడు. విరానిక శెట్టి కథానాయిక. వైరాగ్యం లో వున్న ఓ శివ భక్తుడి జీవితంలో జరిగే కొన్ని అనూహ్య సంఘటన లకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి మలచిన చిత్రం "ఓం శివం" అని చిత్ర బృందం తెలిపింది. ఈస్ట్ గోదావరి,,మాండ్య, పుదుచ్చేరి, తదితర ప్రాంతాల్లో షూటింగ్ జరిగిందని నిర్మాత కె. ఎన్.కృష్ణ కనకపుర తెలిపారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో వుంది అని దర్శకుడు ఆల్విన్ తెలిపారు. భార్గవ కృష్ణ కి ఇది మొదటి సినిమా ఐనా చాలా బాగా శివ కేరక్టర్ కి పండించాడు, అలాగే కథ,సంగీతం, కెమెరా పనితనం ఈ చిత్రాన్ని ప్రధాన ఆకర్షణ అని దర్శకుడు అన్నారు. కథ వినగానే అన్ని భాషలలో చేద్దాం అని దర్శకుడికి చెప్పగానే ప్లానింగ్ ప్రకారం బడ్జెట్ వృదా చెయ్యకుండా చాలా బాగా చేసారు దర్శకుడు .



# 'పరాక్రమం' నుంచి 'డ్రీమ్' సాంగ్ రిలీజ్

బి ఎస్ కె మెయిన్ స్ట్రీమ్ (BSK Mainstream) పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం "పరాక్రమం". శృతి సమన్వి, నాగ లక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ నుంచి యు/ఎ సర్టిఫికేషన్ పొందింది. ఆగస్టు 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు "పరాక్రమం" సినిమా నుంచి 'డ్రీమ్' సాంగ్ ను రిలీజ్ చేశారు. 'డ్రీమ్' సాంగ్ కు బండి సరోజ్ కుమార్ ఆకట్టుకునేలా లిరిక్స్ రాసి బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. శ్రీ వైష్ణవి గోపరాజు అందంగా పాడారు. ఈ సాంగ్ ఎలా ఉందో చూస్తే..'వచ్చాడులే పరాక్రమం..నా కన్నె మనసు చేరే కొత్త సంగమం...తెచ్చాడులే పరాక్రమం.. నా చిట్టి గుండెలోకి వింత యవ్వనం...' అంటూ అమ్మాయి తన మనసులోని తొలిప్రేమ భావాలను చెప్పేలా లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.